/manamnews
www.manamnews.com


# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | బుధవారం • 15-2-2023 • సంపుటి:7 • సంచిక:41 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

మాఘమాసం, బుధవారం, తిథి: దశమి, ఉ.7.39 నుంచి రేపు ఉ.5.32 వరకు, నక్షత్రం: జ్యేష్ఠ, ఉ.2.01 నుంచి రేపు ఉ.12.46 వరకు, వర్జ్యం: రా.9.24-10.52 వరకు, దుర్ముహూర్తం: లేదు, రాహుకాలం: మ.12.30-1.56 వరకు



## రూ.7లక్షల కోట్ల నష్టం..!

నష్టాలను మిగిల్చిన తుర్కియే భూకంపం..

అంకారా, ఫిబ్రవరి 14: తుర్కియే, సిరియాలో పెను విషాదాన్ని నింపిన భూకంపం ఆ దేశాలకు తీవ్ర నష్టాలను ..మిగతా 2లో

## బీబీసీ కార్యాలయాల్లో ఐటీ అధికారులు..!

సోదాలు కాదు.. సర్వేనే అని వెల్లడి




2



## దాచడానికి, భయపడ్డానికి ఏమీ లేదు..

ప్రతిపక్షాలది అనవసర రాద్ధాంతం

పెగాసస్ విషయంలోనూ ఇలాగే చేశారు

కేంద్ర హోం మంత్రి అమిత్‌షా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: అదానీ గ్రూప్ పై హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక దేశ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టాలని ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పందిస్తూ.. ప్రతిపక్షాల ఆరోపణలు కొట్టిపారేశారు. ఈ విషయంలో బీజేపీ దాచడానికీ, భయపడానికి ఏమీ లేదన్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం కోర్టులో ఉన్నందున దీనిపై తానేమీ వ్యాఖ్యానించలేనని తెలిపారు. ఈశాన్య ..మిగతా 2లో

# పర్యాటకులకు మెరుగైన భద్రత






యాత్రికులు నిర్భయంగా గడపొచ్చు

పోలీసు శాఖలో భారీగా సంస్కరణలు తెచ్చాం

పోలీసులు ప్రజల స్నేహితులన్న భావన కల్పించాం

సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి


26 టూరిస్ట్ పోలీస్ స్టేషన్ల ప్రారంభం

అమరావతి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): పర్యాటకుల భద్రతే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. పర్యాటక ప్రదేశాల్లో టూరిస్ట్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా 26 టూరిస్ట్ పోలీసు స్టేషన్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. మంగళవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మరో మంచి కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఎన్నో సంస్కరణలు అమలు చేస్తున్నామని వెల్లడించారు. పోలీసులు ..మిగతా 2లో

### నేడు కడప జిల్లాలో సీఎం పర్యటన..



2




## మన బంధం మరింత బలోపేతం

ప్రధాని మోదీ వ్యాఖ్యలు

విమానయాన చరిత్రలో అతిపెద్ద కొనుగోలు ఒప్పందం

250 విమానాలకు ఎయిరిండియా ఆర్డర్

వర్చువల్ సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: విమానయాన చరిత్రలో అతిపెద్ద కొనుగోలు ఒప్పందం జరిగింది. ప్రముఖ విమాన తయారీ సంస్థ ఎయిర్‌బస్ నుంచి పెద్ద సంఖ్యలో విమానాల కొనుగోలుకు టాటాలకు చెందిన ఎయిరిండియా ఆర్డర్ పెట్టింది. 40 వైడ్ బాడీ విమానాలు సహా మొత్తం 250 విమానాలను ఎయిర్‌బస్ నుంచి కొనుగోలు చేయనున్నట్లు టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ తెలిపారు. ఈ మేరకు ఎయిర్‌బస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. విమానాల కొనుగోలు ఒప్పందానికి సంబంధించిన వర్చువల్‌గా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మేక్రాన్, రతన్ టాటా, ..మిగతా 2లో



## చెత్త రికార్డును నెలకొల్పిన ముంబై..

కాలుష్యంలో ప్రపంచంలోనే నెంబర్ 1

ముంబయి, ఫిబ్రవరి 14: భారతదేశ ఆర్థిక రాజధానిగా ముంబైకి పేరు. కానీ ఇప్పుడు అది ఓ చెత్త రికార్డును సొంతం చేసుకుంది. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల జాబితాలో ముందు వరుసలో నిలిచింది. ఈ జాబితాలో గతంలో దేశ రాజధాని ఢిల్లీ ఉండేది.. కానీ, స్విస్ ఎయిర్ ట్రాకింగ్ ఇండెక్స్ ఐక్యూ ఎయిర్ జనవరి 29 నుంచి ఫిబ్రవరి 8వ తేదీల మధ్య తయారు చేసిన జాబితాలో ముంబై ఆ ప్లేస్ దక్కించుకుంది. జనవరి 29న ఇదే ర్యాంకింగ్స్‌లో 10వ స్థానంలో ఉన్న ముంబై.. ఫిబ్రవరి 2 నాటికి ప్రపంచంలోనే అత్యంత కాలుష్య ..మిగతా 2లో

## ఆదాయాలు తగ్గి, అప్పులు పెరగడం వల్లే ఇబ్బందులు

అప్పులపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు

గతంలో 19 శాతం పెరగ్గా, ప్రస్తుతం 13 శాతమే పెరుగుదల

ఆర్థిక వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి దువ్వూరి కృష్ణ



అమరావతి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): ఏపీ అప్పులపై ముఖ్యమంత్రి ఆర్థిక వ్యవహారాల ప్రత్యేక కార్యదర్శి దువ్వూరి కృష్ణ వివరణ ఇచ్చారు. ఏపీ రుణాలు రూ.4.42 లక్షల కోట్లుగా కేంద్రం పేర్కొందని వెల్లడించారు. అప్పులు రెట్టింపయ్యాయని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. 2019 ఏప్రిల్‌లో టీడీపీ ఒక్కరోజులోనే రూ.5 వేల కోట్లు అప్పు చేసిందని వివరించారు. 2014 ..మిగతా 2లో

## దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక టూరిజం అభివృద్ధి



స్వదేశీ దర్శన్ కింద ఏపీకి రూ.141 కోట్లు

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

అమరావతితో బుద్ధ ధ్యానవనం ప్రారంభం

అమరావతి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక టూరిజాన్ని అభివృద్ధి చేస్తున్నామని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఏపీలో పర్యటించారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా కిషన్ రెడ్డి అమరావతిలో బుద్ధ ధ్యానవనం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం మంత్రి రోజా, రాష్ట్ర బీజేపీ చీఫ్ సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. బౌద్ధమతం, సిక్కుఇజం, జైనిజం, హిందూయిజం నాలుగు మతాలు భారతదేశం పుట్టినిల్లు అన్నారు. దేశవ్యాప్తంగా ..మిగతా 2లో

### రైల్వే బడ్జెట్‌లో ఏపీకి భారీగా కేటాయింపులు 2

మోదీ హయాంలో 350 కి.మీ కొత్త లైన్లు వేశాం : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

సికింద్రాబాద్-తిరుపతి మధ్య వందేభారత్ రైలు

ధర్మవరం-విజయవాడ ఎక్స్‌ప్రెస్ మచిలీపట్నం వరకు పొడిగింపు



## ప్రధాని అలా అనుకుంటున్నారు..

కానీ ప్రజలు అలా అనుకోవడం లేదు

తమిళనాడు సీఎం స్టాలిన్

చెన్నై, ఫిబ్రవరి 14: ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతున్నామని ప్రధానమంత్రి నరేంద్రమోదీనే స్వయంగా అంగీకరించారని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆరోపించారు. ఇటీవల పార్లమెంట్‌లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రధాని మోదీ చేసిన ప్రసంగాన్ని ఉద్దేశించి ..మిగతా 2లో




## తాడేపల్లిలో జరిగింది గంజాయి హత్య కాదు.. 2

## వైసీపీ ప్రభుత్వంలో 1.9 లక్షల కోట్ల పెట్టుబడులు

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్





బెంగళూరు, ఫిబ్రవరి 14: మార్చి 3, 4 తేదీల్లో జరుగనున్న గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ సమ్మిట్ ప్రచారంలో భాగంగా బెంగుళూరులో రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. బెంగుళూరులో జరిగిన జీఐఎస్ రోడ్ షోకు హాజరయ్యారు మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, గుడివాడ అమర్నాథ్. ఈ సందర్భంగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడారు. దేశ ఆర్థిక ప్రగతిలో ఏపీ కీలక భూమిక పోషిస్తోంది. దేశం నుంచి జరిగిన ఎగుమతుల్లో ఏపీ నుంచి 4.6 శాతం మేర ఉన్నాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్‌లో ఏపీ అగ్రస్థానంలో ఉంది. పరిశ్రమలకు కేటాయించేందుకు 49 వేల ఎకరాల భూమి సిద్ధంగా ఉంది. దీనికి అదనంగా లక్ష ఎకరాల భూమి పరిశ్రమల కోసం ..మిగతా 2లో



2

### పేర్లు, రంగులు మార్చడం ఆయనకున్న మానసిక జబ్బేమో

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు



2

### నూతన గవర్నర్‌తో విజయసాయిరెడ్డి భేటీ

B J P

2

### గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు బీజేపీ అభ్యర్థులు వీళ్లే..

## ఇది ట్రైలర్ మాత్రమే... సినిమా ముందుంది

యువగళం పాదయాత్రలో నారా లోకేశ్

420 అంటూ సీఎం జగన్‌పై తీవ్ర విమర్శలు



అమరావతి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): టీడీపీ అగ్రనేత నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర 19వ రోజు సత్యవేడు నియోజకవర్గంలో కొనసాగింది. అభిమానులు, కార్యకర్తల కోసం పాదయాత్రకు బయలుదేరేముందు సెల్ఫీ విత్ లోకేశ్ కార్యక్రమంలో లోకేశ్ పాల్గొన్నారు. మొబైల్స్ తీసుకురాని వారికి ఫోటోలు తీసి పంపించే ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోకి కీలపూడిలో లోకేశ్ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యుద్ధం ఇప్పుడే మొదలైందని అన్నారు. ఇది ట్రైలర్ మాత్రమేనని... అసలు సినిమా ముందుందని హెచ్చరించారు. తాను చేస్తున్నది పాదయాత్ర కాదు.. దండయాత్ర అని స్పష్టం చేశారు. 'జగన్ ది అధికార మదం.. మనది యువగళం. జగన్ ది పోలీస్ బలం.. మనది ప్రజాబలం. ..మిగతా 2లో

## లోకేశ్ అంకుల్ ఒక ఐరన్ లెగ్..

అడుగు పెడితేనే అరిష్టం.. : మంత్రి రోజా ఘాటు వ్యాఖ్యలు..



అమరావతి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): టీడీపీ లీడర్ నారా లోకేశ్‌పై మంత్రి రోజా మరోసారి ఫైర్ అయ్యారు. లోకేశ్ అంకుల్ ఒక ఐరన్ లెగ్ అని ఎద్దేవా చేశారు. లోకేశ్ చేస్తోంది పాదయాత్ర కాదన్న మంత్రి.. జోకేశ్ యాత్ర అని ఎద్దేవా చేశారు. లోకేశ్ రాజకీయ ఎంట్రీతోనే చంద్రబాబు పతనం స్టార్ట్ అయిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పాదయాత్ర కోసమని ముందురోజు రాత్రి ఏడు గంటలకే నగరి నియోజకవర్గంలోకి వచ్చిన లేకేశ్.. ఆ తరువాతి రోజు ఉదయం ఆరు గంటల వరకు పాదయాత్రకు జనాలు రాక టెంటులోనే పడుకున్నారని ఆక్షేపించారు. లోకల్ నుంచి జనాలు రాకపోవడంతో ..మిగతా 2లో

### మంచిమాట

జీవితం ఒక యుద్ధ భూమి. పోరాడితే గెలిచే అవకాశం ఉంటుంది. ఊరికే నిల్చుంటే ఓటమి తప్పదు.

శుభోదయం

## బీబీసీ కార్యాలయాల్లో ఐటీ అధికారులు..!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: భారత ప్రధాని నరేంద్రమోదీపై ప్రముఖ మీడియా సంస్థ బీబీసీ రూపొందించిన డాక్యుమెంటరీ వివాదం రాజేసింది. ప్రస్తుతం ఈ వ్యవహారం సుప్రీంకోర్టులో ఉంది. ఈ క్రమంలో ఢిల్లీ, ముంబయిలోని బీబీసీ కార్యాలయాల్లో ఐటీ శాఖ అధికారులు ప్రత్యక్షమయ్యారు. ఇది కేవలం సర్వే అని.. సోదాలు కాదని ఐటీ అధికారులు వెల్లడించారు. పన్నుల అవకతవకల ఆరోపణలపై ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు సిస్టమ్స్ వాడొద్దని, ఇంట్లోనే ఉండాలని అధికారులు చెప్పినట్లు తెలుస్తోంది. పాత్రికేయుల ఫోన్లను, ల్యాప్‌టాప్‌లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం. ఇదిలా ఉంటే.. అవకతవకలకు సంబంధించి ఏవైనా ఆధారాలు గుర్తిస్తే.. ఈ సర్వేను కాస్తా సోదాలుగా మార్చే అవకాశం ఉంటుందని సంబంధిత అధికారులు వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది.

2002 గుజరాత్ అల్లర్లపై 'ఇండియా.. ది మోదీ క్వశ్చన్' పేరిట బీబీసీ డాక్యుమెంటరీని రూపొందించింది. దానిని భారత్ తీవ్రంగా ఖండించింది. అదొక విద్వేషపూరిత చర్యగా అభివర్ణించింది. విదేశీ వ్యవహారాలశాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి మాట్లాడుతూ.. 'ఇది ఒక ప్రచార కార్యక్రమం. వారు ఎంచుకున్న కోణాన్నిప్రచారం చేయడానికి మాత్రమే దీనిని రూపొందించారు' అని వ్యాఖ్యానించారు. కాగా, డాక్యుమెంటరీ వివాదంపై అమెరికా, బ్రిటన్ దేశాలు దూరం పాటించాయి.

**స్పందించిన బీబీసీ..**

తమ కార్యాలయాల్లో ఐటీ విభాగం నిర్వహిస్తున్న సర్వేపై బీబీసీ స్పందించింది. 'ప్రస్తుతం ముంబయి, ఢిల్లీలోని బీబీసీ కార్యాలయాల్లో ఐటీ అధికారులున్నారు. మేం వారికి సహకరిస్తున్నాం. ఈ వ్యవహారం త్వరలోనే సద్దుమణుగుతుందని ఆశిస్తున్నాం' అని ట్వీట్ చేసింది.

## రూ.7లక్షల కోట్ల నష్టం..!

(మొదటిపేజీ తరువాయి)

మిగిల్చింది. ఇప్పటికే 37వేల మంది చనిపోయినట్లు వెల్లడి కాగా ఈ సంఖ్య మరింత ఎక్కువగా ఉండవచ్చని సమాచారం. ఈ నేపథ్యంలో తుర్కియేలోని వాణిజ్య సంఘాల అంచనాల ప్రకారం, ఫిబ్రవరి 6న సంభవించిన ఈ భూకంప ప్రళయం మిగిల్చిన నష్టం విలువ సుమారు 80 బిలియన్ అమెరికన్ డాలర్లు (రూ.6.95 లక్షల కోట్లు)గా ఉండవచ్చని వెల్లడించింది. ఇది ఆ దేశ జీడీపీలో 10 శాతం కంటే ఎక్కువని పేర్కొంది. తీవ్ర భూకంపం ధాటికి ఒక్క తుర్కియేలోనే 25 వేల ఇళ్లు దెబ్బతిన్నట్లు అక్కడి అధికారులు వెల్లడించారు. మొత్తంగా 42వేల ఇళ్లు కూలిపోవడమో, అత్యవసరంగా కూల్చాల్సిన పరిస్థితి తలెత్తిందని తుర్కియే పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మురాత్ కురుమ్ వెల్లడించారు. ఇలా కేవలం నివాస ప్రాంతాలు దెబ్బతినడం వల్లే 70.75 బిలియన్ డాలర్ల ఆర్థిక నష్టం వాటిల్లినట్లు టర్కిష్ ఎంటర్‌ప్రైజ్ అండ్ బిజినెస్ కాన్ఫెడరేషన్ ప్రాథమికంగా అంచనా వేసింది. జాతీయాదాయానికి 10.4 బిలియన్ డాలర్ల పనిరోజుల పరంగా 2.91 బి.డా నష్టం కలిగించినట్లు తెలిపింది. ఇలా భూకంపం సృష్టించిన విలయంతో మొత్తంగా తుర్కియేకు 84 బిలియన్ డాలర్ల నష్టం జరిగిందని అంచనా వేసింది. ఇది ఆ దేశ జీడీపీలో 10శాతంకన్నా ఎక్కువని పేర్కొంది. వీటితో పాటు మరణాల సంఖ్య భారీగా పెరగవచ్చని.. సుమారు 72వేల మంది ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చని తాజా నివేదికలో వెల్లడించింది. తుర్కియేలో 1999లోనూ భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. అయితే, ఆ ఘటనలో 20వేల మంది ప్రాణాలు కోల్పోయారు. నాటి ఘటనలో సుమారు 17 బిలియన్ డాలర్లు (ప్రస్తుతం రూ.1.36లక్షల కోట్లకు సమానం) నష్టపోయినట్లు అంచనా వేశారు. మరోవైపు సిరియాలోనూ భూకంపంలో మరణించిన వారి సంఖ్య 6వేలకు చేరుకుంది.

## దాచడానికి, భయపడ్డానికి ఏమీ లేదు..

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో ఓ జాతీయ మీడియా ఏజెన్సీకి అమిత్ షా ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా అదానీ వ్యవహారంపై అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. ''ప్రస్తుతం ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉంది. సర్వోన్నత న్యాయస్థానం దీన్ని విచారిస్తున్నప్పుడు ఓ మంత్రిగా నేను స్పందించడం తగదు. అయితే ఈ వ్యవహారంలో భాజపా దాచడానికి, భయపడటానికి ఏమీ లేదు'' అని కేంద్రమంత్రి తెలిపారు. అదానీ ఎదుగుదలకు ప్రధాని సాయం చేస్తున్నారంటూ ప్రతిపక్షాలు చేస్తోన్న విమర్శలకు అమిత్ షా ఈ విధంగా సమాధానమిచ్చారు. ఇక, ఇటీవల రాహుల్ గాంధీ లోక్‌సభలో చేసిన ప్రసంగంపైనా కేంద్ర మంత్రి స్పందించారు. ''గతంలో పెగాసస్ వ్యవహారం సమయంలోనూ కాంగ్రెస్ ఇలాంటి ఆరోపణలే చేసింది. ఒకవేళ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారి వద్ద ఆధారాలుంటే నేరుగా కోర్టుకు వెళ్లొచ్చుగా. కోర్టులు మా నియంత్రణలో ఉండవు కదా. కానీ, వారికి తెలిసింది ఒక్కటే.. గందరగోళం సృష్టించడం మాత్రమే. కాంగ్రెస్ హయాంలోనూ ఎన్నో కుంభకోణాలు జరిగాయి'' అని అమిత్ షా దుయ్యబట్టారు.

**వాటి పేర్లే మారుస్తున్నాం..**

ఈ సందర్భంగా నగరాలు, ప్రాంతాలకు పేర్లు మారుస్తూ మొఘల్ సామ్రాజ్య చరిత్రను బీజేపీ తుడిచేయాలని చూస్తోందంటూ ప్రతిపక్షాలు చేసిన విమర్శలకు కేంద్రమంత్రి గట్టిగా బదులిచ్చారు. ''చరిత్రలో ఎవరి సహకారాన్ని తుడిచేయాలని మేం కోరుకోవట్లేదు. పాత పేర్లు లేని ఒక్క నగరం పేరు కూడా మేం మార్చట్లేదు. కేవలం అంతకుముందు పాత పేర్లు ఉన్నవాటివే మారుస్తున్నాం. మా ప్రభుత్వం అన్ని ఆలోచించే నిర్ణయాలు తీసుకుంటుంది. ఇక ప్రతి ప్రభుత్వానికి కొన్ని చట్టబద్ధమైన హక్కులుంటాయి'' అని అమిత్ షా వివరించారు.

**ఇదే తొలిసారి కాదు..**

ఇక, పార్లమెంట్లో రాహుల్, ఖర్గే ప్రసంగంలోని కొన్ని పదాలను తొలగించడంపై కేంద్రమంత్రి స్పందిస్తూ.. ''ఇలా పదాలను తొలగించడం చరిత్రలో ఇదే తొలిసారి కాదు. ఉభయ సభలు ఉన్నవే చర్చలు జరపడానికి. అవి పార్లమెంట్ పరిభాష, విధివిధానాలకు లోబడే జరగాలి'' అని తెలిపారు. ప్రధాని మోదీ ప్రసంగం సమయంలో పార్లమెంట్‌లో ఏం జరిగిందో దేశ ప్రజలంతా చూశారంటూ ప్రతిపక్షాలను దుయ్యబట్టారు.

## చెత్త రికార్డును నెలకొల్పిన ముంబై..

(మొదటిపేజీ తరువాయి)

నగరంగా తొలిస్థానాల్లోకి చేరుకోవడం ఆందోళన కలిగించే విషయం. తర్వాత ఫిబ్రవరి 8న మళ్లీ రెండో స్థానానికి చేరింది. ఫిబ్రవరి 13న, వాయు నాణ్యతలో ప్రపంచవ్యాప్తంగా మూడో అత్యంత అనారోగ్యకరమైన నగరంగా నిలిచింది. గత నవంబర్‌తో పాటు ఈ ఏడాది జనవరి నెలల్లో ముంబైలో గాలి నాణ్యత ఎక్కువగా 'పూర్', 'వెరీ పూర్' కేటగిరీలోనే నమోదైందని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ గణాంకాలు వెల్లడించాయి. రోడ్లపై ఎగసిపడే దుమ్ము, వాహనాల నుంచి పొగ వల్ల గాలి నాణ్యత పడిపోయిందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. చలికాలం కావడం, నిర్మాణ వ్యర్థాలే ఈ పరిస్థితికి కారణమని వెల్లడించారు. లానినా సైక్లోన్ ఎఫెక్ట్ తో గాలి వేగం నెమ్మదించడం వల్ల కూడా ఎయిర్ క్వాలిటీ పడిపోయిందని పేర్కొన్నారు. మరోవైపు నగరంలో గాలి నాణ్యత పడిపోవడంతో బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ రాబోయే 10 రోజుల పాటు నగరంలో నిర్మాణ కార్యకలాపాలను నిషేధించింది.

# నేడు కడప జిల్లాలో సీఎం పర్యటన..

అమరావతి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): నేడు సీఎం వైయస్ జగన్ వైయస్ఆర్ కడప జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి సీఎం జగన్ పర్యటన షెడ్యూల్ విడుదల చేశారు. సున్నపురాళ్ళపల్లెలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంటుకు భూమిపూజ చేస్తారు. అలాగే పులివెందులలో వివాహ రిసెప్షన్ వేడుకకు సీఎం వైఎస్ జగన్ హాజరవుతారు. ఉదయం 9 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి 10.50 గంటలకు జమ్మలమడుగు మండలం సున్నపురాళ్ళపల్లె చేరుకుంటారు. 11.10 – 11.30 జేఎస్‌డబ్ల్యూ స్టీల్ ప్లాంటుకు సంబంధించి భూమిపూజ కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమంలో జేఎస్‌డబ్ల్యూ గ్రూపు చైర్మన్ సజ్జన్ జిందాల్ కూడా పాల్గొంటారు. అలాగే శిలాఫలకాల ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుంది. ఉదయం 11.45 – 12.45 మధ్య స్టీల్ ప్లాంటు మౌలిక సదుపాయాలపై సమావేశం నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1.20 గంటలకు అక్కడినుంచి బయలుదేరి 1.40కి పులివెందుల చేరుకుంటారు. 2.00 – 2.15 మధ్య పులివెందుల ఎస్సీఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో మూలి బలరామిరెడ్డి కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదిస్తారు. 2.40 గంటలకు పులివెందుల నుంచి బయలుదేరి సాయంత్రం 4.30 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

ఇదిలా ఉండగా.. 2019లో ఏపీ హైగ్రేడ్ స్టీల్స్ పేరుతో ముఖ్యమంత్రి స్టీల్‌ప్లాంట్‌కు9 శంకుస్థాపన చేసిన తర్వాత కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేయడంతో రెండేళ్లు పనులు జరగలేదు. కోవిడ్ అనంతరం ఇప్పుడు రూ.1,76,000 కోట్ల (22 బిలియన్ డాలర్లు) మార్కెట్ విలువ కలిగి, ఏటా 27 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి చేస్తున్న జేఎస్డబ్ల్యూ కంపెనీ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టింది. దీంతో పనులు చకచకా జరగనున్నాయి. ఈ సంస్థకు ప్రభుత్వం దీర్ఘకాలిక లీజు ప్రాతిపదికన భూములు కేటాయించింది. జేఎస్‌డబ్ల్యూ సంస్థ తొలి విడతలో రూ.3,300 కోట్లతో ఏటా 10 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో యూనిట్ ఏర్పాటు చేస్తుంది. రెండో విడతలో మరో 20 లక్షల టన్నులు ఉత్పత్తి చేసేందుకు ప్లాంట్‌ను విస్తరిస్తుంది. మొత్తం 30 లక్షల టన్నుల సామర్థ్యంతో పరిశ్రమ అందుబాటులోకి తెస్తుంది. ఈ స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.700 కోట్లతో మౌలిక వసతులు కల్పిస్తోంది. ఈ ప్లాంట్‌ను జాతీయ రహదారి 67కు అనుసంధానిస్తూ 7.5 కిలోమీటర్ల అప్రోచ్ రోడ్డు నిర్మిస్తోంది. ప్రొద్దుటూరు – ఎర్రగుంట్ల రైల్వే లైన్‌కు అనుసంధానిస్తూ 10 కిలోమీటర్ల నూతన రైల్వే లైన్ ఏర్పాటు చేయనుంది. మైలవరం రిజర్వాయర్ నుంచి రెండు టీఎంసీల నీటిని సరఫరా చేసేలా ప్రత్యేక పైప్‌లైన్ నిర్మిస్తోంది. ఈ పనుల వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉద్యోగాల కల్పన జరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

## పర్యాటకులకు మెరుగైన భద్రత

(మొదటిపేజీ తరువాయి)

మీ స్నేహితులే అనే భావనను తీసుకురాగలిగామని, ఇంతకుముందు జరగని రీతిలో పోలీస్ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్లలో రిసెప్షనిస్టులు పెట్టి తోడుగా నిలిచే కార్యక్రమం చేపట్టామని అన్నారు. పర్యాటకుల భద్రత కోసమే ఈ టూరిస్ట్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. 20 పర్యాటక ప్రాంతాల్లో టూరిస్ట్ పోలీస్ స్టేషన్లు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కియోస్క్‌లన్నీ స్థానిక పోలీస్‌స్టేషన్‌కు అనుసంధానమై ఉంటాయని చెప్పారు. ప్రతి కియోస్క్‌లోనూ దాదాపు ఆరుగురు సిబ్బంది రెండు షిఫ్టులలో పనిచేసేలా రూపకల్పన చేసినట్లు సీఎం వివరించారు. కియోస్క్‌లను ఎస్సై, ఏఎస్సై స్థాయి అధికారి పర్యవేక్షిస్తారని చెప్పారు. పోలీస్ శాఖలో చేస్తున్న వాటిలో టూరిస్ట్ పోలీస్‌స్టేషన్ కూడా గొప్ప సంస్కరణగా నిలబడుతుందన్నారు. యాత్రికులు నిర్భయంగా పర్యాటక ప్రదేశాల్లో గడిపేందుకు ఈ పోలీస్ స్టేషన్లు ఉపయోగపడతాయని అన్నారు.

**టూరిస్ట్ పోలీస్ బూత్**

అదేవిధంగా విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో ఏర్పాటు చేసిన టూరిస్ట్ పోలీస్ బూత్‌ను సీఎం జగన్ వర్చువల్‌గా ప్రారంభించారు. పోలీస్ బూత్‌తో పాటు 10 ద్విచక్ర వాహనాలు, రెండు పెట్రోలింగ్ వాహనాలను ప్రారంభించారు. నగరానికి వచ్చే పర్యాటకులకు మరింత భద్రత చేకూరేల బీచ్ పోలీసింగ్‌ను తీర్చిదిద్దారు.

# దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక టూరిజం అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

స్పిరిట్యువల్ టూరిజాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. స్వదేశీ దర్శన్ కింద 7 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. 'ప్రసాద్' పథకం కింద రూ.5 వేల కోట్లతో ఏపీలోనూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు వివరించారు. దేశంలో 50 పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని కేంద్ర మంత్రినిర్మలా సీతారామన్ బడ్జెట్‌లో చెప్పారు. నాగార్జున కొండను అభివృద్ధి చేసే దిశగా చూస్తున్నాం. కాకినాడ వైల్ లైఫ్ సెంచరీ, బుడమేరు, యశ్యానం, మైపాడ్ బీచ్, బౌద్ధమత సర్క్యూట్, అమరావతి ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అమరావతి లింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి 27.7 కోట్లు మంజూరు చేసాం. స్వదేశీ దర్శన్ కింద 141 కోట్లు ఏపీకి ఇవ్వడం జరిగింది. ఏపీ టూరిజం శాఖ ద్వారా ఈ అభివృద్ధి పనులు కేంద్రం చేయిస్తుంది. కరోనా కారణంగా దేశవ్యాప్తంగా టూరిజం శాఖ తీవ్రనష్టాలు వచ్చాయి. అదృష్టవశాత్తూ 2022 నుండి టూరిజం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. ఎప్పుడూ లేనివిధంగా శ్రీనగర్ లో ఈ ఏడాది ఎక్కువ మంది టూరిస్టులు వచ్చారు. జీ20 భారత్ లో జరుగుతుంది, 29 దేశాల నుండి అన్ని శాఖల మంత్రులు, అధికారులు రాబోతున్నారు అన్నారు. 250 సమావేశాలు 56 నగరాల్లో జరగబోతున్నాయి, లక్షన్నల మంది డెలిగేట్స్ రాబోతున్నారు. వారందరికీ మన సంస్కృతి, సాంప్రదాయాలు తెలిసేలా ఏర్పాట్లు చేస్తున్నాం. స్వదేశి దర్శన్ స్కీంలో కడప గండికోట, అరకు, లంబసింగి ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. ట్రైబల్ మ్యూజియాన్ని అభివృద్ధి చూస్తున్నాం. విశాఖ నుండి అరకు వరకు అభివృద్ధి కేంద్రం చేస్తోంది. అద్దాలతో కూడిన ట్రైన్ ఏర్పాటు చేశాం. అమరావతిని స్మార్ట్ సిటీగా కేంద్రం ప్రకటించింది, 500 కోట్లు కేంద్రం కేటాయించింది. సింహాచలం, అరుణాచలం దేవాలయాలను ఈ ఏడాది అభివృద్ధి చేస్తాం అన్నారు. నెల్లూరు వేదగిరి లక్ష్మీనరసింహస్వామీ ఆలయాన్ని ఈ ఏడాది అభివృద్ధి చేయడానికి సహాయం అందిస్తాం అని కిషన్ రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు నుండి 2014 వరకు దేశం నుండి అక్రమంగా తరలించిన వాటిని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాం. 13 అర్టికుటీస్‌ని తీసుకొచ్చాం, 269 అర్టికుటీస్ తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నాం. దేశప్రధాని మోడీ వల్ల టూరిజం మరింత అభివృద్ధి చెందుతోంది. ఏపీలో విద్యాశాఖలో యూవర్ టూరిజాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా అన్నారు. టూరిజం ప్రాంతాలలో పిల్లలకు చూపించడం ద్వారా చరిత్రపై పిల్లలకు మరింత అవగాహన పెరుగుతుంది. మోడీ వచ్చిన తరువాత 169 దేవాలయాలను అభివృద్ధి చేసారు. అయోధ్య దగ్గర నుండి కాశీ మొదలు, ఉజ్జాయినీ మహంకాళీ అమ్మవారి ఆలయం వరకు అభివృద్ధి చేస్తూ వచ్చాం అన్నారు కిషన్ రెడ్డి.

## రైల్వే బడ్జెట్‌లో ఏపీకి భారీగా కేటాయింపులు

అమరావతి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): ఏపీలో రైల్వే ప్రాజెక్టుల కోసం గత బడ్జెట్‌లో కంటే ఈసారి 20శాతం అధికంగా నిధులు కేటాయించారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. 2004 నుంచి 2014 వరకు యూపీఏ హయాంలో ఆంధ్రప్రదేశ్‌లో 58 కి.మీ మాత్రమే కొత్త లైన్లు వేస్తే.. మోదీ ప్రభుత్వ హయాంలో 350 కి.మీ కొత్త లైన్లు వేశామని చెప్పారు. రాష్ట్రంలో రైల్వే విభాగానికి బడ్జెట్‌లో రూ.8,600 కోట్లు కేటాయించారని తెలిపారు. మచిలీపట్నం వరకు పొడిగించిన ధర్మవరం-విజయవాడ ఎక్స్‌ప్రెస్ రైలును విజయవాడలో రైల్వేస్టేషన్లో జెండాఊపి ఆయన ప్రారంభించారు. మరి కొన్ని రైళ్లను పొడిగిస్తున్నట్టు చెప్పారు. విజయవాడ విమానాశ్రయం మాదిరిగా రైల్వే స్టేషన్‌ను కూడా అభివృద్ధి చేస్తామన్నారు. డీపీఆర్ సిద్ధమయ్యాక పనులు చేపడతామని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో కొత్త లైన్లు, ఎలక్ట్రిఫికేషన్, ట్రిప్లింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్‌కు రైళ్లలో వచ్చే ఏపీ ప్రజల సౌకర్యం కోసం నగరశివారులోని చర్లపల్లి వద్ద న్యూ రైల్వే టెర్మినల్ కడతామని కిషన్ రెడ్డి ప్రకటించారు. విజయవాడ-హుబ్లీ ఎక్స్‌ప్రెస్ నర్సాపురం వరకు, విజయవాడ-షిర్డీ ఎక్స్‌ప్రెస్ మచిలీపట్నం వరకు, విశాఖ-కాచిగూడ రైలును మహబూబ్‌నగర్ వరకు, విశాఖ-విజయవాడ ఎక్స్‌ప్రెస్‌ను గుంటూరు వరకు, నంద్యాల-కడప ఎక్స్‌ప్రెస్‌ను రేణిగుంట వరకు పొడిగిస్తామని తెలిపారు. సికింద్రాబాద్-తిరుపతి మధ్య త్వరలో వందేభారత్ రైలు వచ్చే అవకాశముందని కిషన్ రెడ్డి తెలిపారు.

## వైసీపీ ప్రభుత్వంలో 1.9 లక్షల కోట్ల పెట్టుబడులు

(మొదటిపేజీ తరువాయి)

కేటాయించాం. దేశంలో ఎక్కడా లేనట్టుగా 3 పారిశ్రామిక కారిడార్లు ఏపీలో ఉన్నాయి. ఈ కారిడార్లల్లో 48 వేల ఎకరాల భూమి కూడా పరిశ్రమల ఏర్పాటుకు సిద్ధంగా ఉంది. కోవిడ్ పరిస్థితులు దాటుకుని ఏపీ 11.46 శాతం వృద్ధి నమోదు చేస్తోంది. కియా, బ్రాండిక్స్, అపాచే లాంటి విదేశీ సంస్థలు ఏపీలో పనిచేస్తున్నాయి. శ్రీసిటీలో 28 దేశాలకు చెందిన వేర్వేరు కంపెనీలు పారిశ్రామిక ఉత్పత్తిలో ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 1.9 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చింది. కొత్తగా 3 పోర్టుల నిర్మాణంతో ఏపీలో పోర్టుల సంఖ్య 10కి చేరుతుంది. పోర్టులు సిద్ధం అయితే ఏపీ నుంచి జరిగే ఎగుమతులు 10 శాతానికి చేరతాయని అంచనా వేస్తున్నాం. పోర్టు ఆధారిత ఉత్పత్తి పరిశ్రమలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలన్నది మా లక్ష్యం. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వివిధ రంగాల వారికి ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. నైపుణ్యం ఉన్న మానవ వనరుల్ని అందించేందుకు వీలుగా నైపుణ్యాభివృద్ధి సంస్థలూ ఏర్పాటు చేశాం. పరిశ్రమలు అతితక్కువ వ్యయంతో ఉత్పత్తి చేసుకునేలా వివిధ చర్యలూ చేపట్టాం. ప్లగ్ అండ్ ప్లే సౌకర్యాలు కూడా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నాం అన్నారు మంత్రి అమర్నాథ్.

## లోకేశ్ అంకుల్ ఒక ఐరన్ లెగ్..

(మొదటిపేజీ తరువాయి)

బెంగుళూరు, చెన్నై నుంచి అప్పటికప్పుడు జనాన్ని తెచ్చుకుని ఏదో హడావిడి చేశారని ఎద్దేవా చేశారు. తమ కుటుంబంలో కొందరి పేర్లు చెప్పి.. అవినీతికి పాల్పడ్డామంటూ లోకేశ్ కామెంట్లు చేశారన్న మంత్రి రోజా.. లోకేశ్ కు తన గురించి గానీ, తన ఫ్యామిలీ గురించి గానీ మాట్లాడే అర్హత లేదని ఫైర్ అయ్యారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ ఎవరైనా ఉన్నారంటే.. అది నారా కుటుంబమేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## తాడేపల్లిలో జరిగింది గంజాయి హత్య కాదు..

**ప్రతిపక్షాల ఆరోపణలు అబద్ధం**

**మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యం**

**హోం మంత్రి తానేటి వనిత**

అమరావతి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): తాడేపల్లి మైనర్ ఎస్టేర్ రాణి హత్య కేసులో నిందితుడు దయానంద రాజును అరెస్ట్ చేసిన పోలీసులు.. మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా.. ఇది గంజాయి హత్య కాదని స్పష్టం చేశారు గుంటూరు జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ వకుల్ జిందాల్. ఆపై ఏపీ హోం మంత్రి సైతం ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ.. ప్రతిపక్ష ఆరోపణలను తోసిపుచ్చారు. అంతేకాదు.. జగనన్నది భరోసా ప్రభుత్వమని స్పష్టం చేశారు. ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు దయానంద రాజు.. తన ఇంటికి ఎదురుగా ఉన్న ఎస్టేర్ రాణితో అసభ్యంగా ప్రవర్తించాడు. రాణి ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పింది. దీంతో వాళ్లు అతన్ని ప్రశ్నించారు. ఆ కోపంతోనే ఎస్టేర్ రాణి పై రాజు కత్తితో దాడి చేశాడని తెలిపారామె. కొన్ని మీడియాల్లో గంజాయి మత్తులో హత్య చేసినట్టు వార్తలు వస్తున్నాయి. అది పూర్తిగా అవాస్తవం. అప్పటికే కోపంతో ఉన్న రాజు.. మద్యం సేవించి ఆ మత్తుతోనే హత్యకు పాల్పడ్డాడు. గతంలోనూ రాజు ఒక కేసులో అరెస్టై జైలుకు వెళ్లాడు. నిందితుడిపై రౌడీ షీట్ తెరుస్తామని తెలిపిన ఎస్పీ.. ఘటన జరగగానే పోలీసులు వెంటనే స్పందించారని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని మహిళల భద్రత, రక్షణకు జగనన్న ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. నిందితులు ఎంతటివారైనా సరే తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. మంగళవారం ఏపీ సెక్రటేరియట్‌లో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ.. ఈ నెల 12వ తేదీ అర్ధరాత్రి గుంటూరు జిల్లా తాడేపల్లిలో ఒక మైనర్ బాలికపై నేరచరిత్ర ఉన్న ఓ వ్యక్తి దాడిచేసి హత్యకు పాల్పడ్డాడు. ఇది దురదృష్టకరమైన ఘటన. మద్యం మత్తులో ఉన్న నిందితుడు.. ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. గంజాయి మత్తు ఇందుకు ఏమాత్రం కారణం కాదు. కేవలం.. వ్యక్తిగత గొడవలే ఈ హత్యకు కారణమని పోలీసుల దర్యాప్తులో తేలింది.

## ఇది టైలర్ మాత్రమే... సినిమా ముందుంది

(మొదటిపేజీ తరువాయి)

నేను ఊరూరా స్టూల్ వేసుకుని మాట్లాడితే ఈ జగన్ లాక్కుంటున్నాడు. నా గొంతులో సౌండ్ ఉన్నంత వరకు ఆయన్ను వదలను. నా మైక్ లాక్కుంటే... నా తరపున 5 కోట్ల ప్రజలు నిన్ను నిలదీస్తారు. జగన్ రెడ్డి తాడేపల్లి కొంప నుండి బయటకు వస్తే ప్రజలు రాళ్లు, టమోటాలు వేస్తారని పరదాలు కట్టుకుని వస్తున్నాడు. మనం దమ్మూ ధైర్యంతో ప్రజల మధ్య నడుస్తున్నాం' అని వివరించారు.

**భద్రతపై సమీక్ష చేయడంలేదు!**

రాష్ట్రంలో నిన్న ఒక దారుణమైన ఘటన జరిగింది. తాడేపల్లిలో రాజు అనే వ్యక్తి గంజాయి మత్తులో రాణి అనే దళిత యువతిని కత్తులతో పొడిచి చంపాడు. ఇంత జరుగుతున్నా మహిళల భద్రతపై సమీక్ష చేయడం లేదు. కానీ ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించుకుంటున్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి సరఫరా జరుగుతోంది. సీఎం ఇంటి సమీపంలో హత్య జరగడం ఇది రెండో ఘటన. జగన్ సీఎం అవడం రాష్ట్ర ప్రజల దురదృష్టం. బాధితులు 108కు ఫోన్ చేస్తే అంబులెన్స్ రాలేదు.

## ప్రధాని అలా అనుకుంటున్నారు..

(మొదటిపేజీ తరువాయి)

ఆయన ఈ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విపక్షాలు అడిగిన ఏ ఒక్క ప్రశ్నకూ బదులివ్వకుండా ప్రధాని అద్భుతంగా ప్రసంగించారంటూ స్టాలిన్ ఎద్దేవా చేశారు. 'గత కొంతకాలంగా మోదీ, బీజేపీ ప్రభుత్వంపై అనేక ఆరోపణలు వస్తున్నాయి. వాటి గురించి ప్రధాని నుంచి స్పందనా లేకపోవడం దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. బీబీసీ డాక్యుమెంటరీ, అదానీ గ్రూప్ వివాదాలపై ఆయన ఎలాంటి వివరణా ఇవ్వలేదు. ప్రజల విశ్వాసమే తనకు సురక్షా కవచం అని ప్రధాని చెప్పారు. కానీ ప్రజలు అలా అనుకోవడం లేదు' అని స్టాలిన్ విమర్శించారు. ఇక, ప్రతిపక్షాలను ఈడీ ఏకం చేస్తోందన్న ప్రధాని వ్యాఖ్యలపై స్టాలిన్ స్పందిస్తూ.. మోదీపై ఘాటు విమర్శలు చేశారు. 'ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతున్నామని ప్రధాని మోదీనే తొలిసారి పార్లమెంట్‌లో అంగీకరించారు. ఇలాంటి రాజకీయ సిద్ధాంతాలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదు.. దేశానికి ఎలాంటి మేలు చేయవు'' అని స్టాలిన్ మండిపడ్డారు. ఈ సందర్భంగా పార్లమెంట్లో కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ప్రసంగంలోని కొన్ని పదాలను రికార్డుల నుంచి తొలగించడం గురించి కూడా స్టాలిన్ స్పందించారు. రికార్డుల నుంచి ఆ పదాలను తీసేసినంత మాత్రాన.. ప్రజల ఆలోచనల్లో నుంచి వాటిని తుడిచేయలేరని అన్నారు.

## మన బంధం మరింత బలోపేతం

(మొదటిపేజీ తరువాయి)

చంద్రశేఖరన్, కేంద్రమంత్రులు పీయూశ్ గోయల్, జ్యోతిరాదిత్య సింధియా, ఎయిర్‌బస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. 250 విమానాల్లో 40 వైడ్ బాడీ కలిగిన ఏ350 విమానాలను, మిగిలిన 210 నారో బాడీ విమానాలను కొనుగోలు చేస్తున్నట్లు చంద్రశేఖరన్ చెప్పారు. వైడ్ బాడీ విమానాలను 16 గంటలకు పైగా ప్రయాణాలకు వినియోగించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ రంగానికి చెందిన ఎయిరిండియాను కొనుగోలు చేసిన టాటా సన్స్.. మొత్తం 470 విమానాలను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా 250 విమానాలను ఎయిర్‌బస్‌కు తాజాగా ఆర్డర్ పెట్టింది. మిగిలిన విమానాలను బోయింగ్ నుంచి కొనుగోలు చేసే అవకాశం ఉంది. 17 ఏళ్ల తర్వాత ఎయిరిండియా చేపట్టిన తొలి ఆర్డర్ కాగా... ఎయిరిండియాను చేజిక్కించుకున్న టాటా గ్రూప్ చేపట్టిన తొలి ఆర్డర్ కూడా ఇదే కావడం గమనార్హం. 17 ఏళ్ల క్రితం బోయింగ్ నుంచి 68, ఎయిర్ బస్ నుంచి 43 విమానాలను ఎయిరిండియా కొనుగోలు చేసింది.

**మన బంధం బలోపేతం: మోదీ**

ఎయిరిండియా– ఎయిర్‌బస్ మధ్య కుదిరిన ఒప్పందంపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. ఈ ఒప్పందం కారణంగా భారత్– ఫ్రాన్స్ మధ్య ఉన్న వ్యూహాత్మక బంధం మరింత బలోపేతం అవుతుందన్నారు. పౌర విమానయాన రంగంలో మరింత వృద్ధి చెందాలన్న భారత ఆకాంక్షలను చేరుకోవడంలోనూ ఈ డీల్ ఉపయోగపడనుందన్నారు. గడిచిన 8 ఏళ్లలో విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 147కి పెరిగిందన్నారు. ఉడాన్ స్కీమ్ ద్వారా మారుమూల ప్రాంతాలకు సైతం విమాన సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రజల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసిందని చెప్పారు. రాబోయే 15 ఏళ్లలో భారత్కు దాదాపు 2,000 విమానాలు అవసరం ఉంటుందన్నారు. భారత్– ఫ్రాన్స్ స్నేహపూర్వక బంధానికి ఈ ఒప్పందం మరో మైలురాయి అని ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ చెప్పారు.

## ఆదాయాలు తగ్గి, అప్పులు పెరగడం వల్లే ఇబ్బందులు

(మొదటిపేజీ తరువాయి)

తర్వాత టీడీపీ హయాంలో రుణాలు 2.24 రెట్లు పెరిగాయని అన్నారు. గతంలో 19 శాతం రుణాలు పెర్గ్గా, ప్రస్తుతం 13 శాతం పెరిగాయని దువ్వూరి కృష్ణ వివరణ ఇచ్చారు. నాన్ గ్యారంటీ లోన్స్ గతంలోనూ ఉన్నాయని వెల్లడించారు. గతేడాదిలో పెండింగ్ బిల్లులు రూ. 40 వేల కోట్లు ఉన్నాయని, 2022 సెప్టెంబరు నాటికి రూ.21,673 కోట్లకు తగ్గాయన్నారు. పెండింగ్ బిల్లుల గురించి ఆర్థికమంత్రి అసెంబ్లీలో చెప్పారని వివరించారు. కార్పొరేషన్లు ప్రభుత్వం గ్యారంటీలతో రూ.1.27 లక్షల కోట్లు అప్పు పొందాయి అని పేర్కొన్నారు. కొంత మంది కాంట్రాక్టర్లు ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఎందుకు ఉన్నారో.. ఆత్మహత్యలు ఎందుకు చేసుకుంటున్నారో తెలీదన్నారు. రూ. 40 కోట్ల పెండింగ్ బిల్లులు ఉన్నప్పుడు అందులో చాలామంది ధనికులుగా ఉన్నారేమో? ఆ విషయాలకు నేను సమాధానం చెప్పలేను. బిల్లులు పెండింగ్ లో ఉన్నాయన్న కారణంగా రూ.1.80 లక్షల కోట్లని ఎలా ప్రచారం చేస్తారు? అని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వేస్ అండ్ మీన్స్ పరిస్థితుల కారణంగా వేతనాలు అలస్యమై ఉండవచ్చు. గతంతో పోలిస్తే ఆదాయాలు తగ్గాయి. ఎప్పుడూ లేనట్టుగా రూ.1.92 లక్షల కోట్లు డీబీటీల ద్వారా చెల్లించాం. ఆదాయం తగ్గి, అప్పులు పెరిగి, సంక్షేమ పథకాల అమలు వల్ల కొన్ని సార్లు జీతాల చెల్లింపుల్లో ఆలస్యం జరగొచ్చు. జీఎస్టీ అమలైన తర్వాత రాష్ట్రానికి మొదట్లో ఆదాయాలు తగ్గాయి. ఆదాయం పెరిగినా ఖర్చులు గణనీయంగా పెరిగాయి. చాలా కారణాల వల్ల రాష్ట్రాల ఆదాయాల్లో రాజీ పడాల్సి వస్తోంది. అన్ని రాష్ట్రాల ద్రవ్యలోటుతో పోలిస్తే.. ద్రవ్యలోటు రూ. 25 వేల కోట్లకు దిగివచ్చిందన్నారు దువ్వూరి కృష్ణ.

## నూతన గవర్నర్‌తో విజయసాయిరెడ్డి భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14, మనం బ్యూరో: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన గవర్నర్ గా నియమితులైన జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి న్యూఢిల్లీలో ఆయన నివాసంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. న్యాయ వ్యవస్థలో ఆయనకున్న అపారమైన అనుభవం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ప్రజలకు ఎంతో మేలు కలగజేస్తుందని, ఆయన పదవీకాలం విజయవంతంగా సాగాలని కోరుకుంటున్నట్లు సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గా సేవలందించిన విశ్వభూషన్ హరిచందన్ ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర నూతన గవర్నర్ గా బాధ్యతలు చేపట్టబోతున్న తరుణంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన అపార అనభవం ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి ఎంతో మేలు కలగజేస్తుందని విజయసాయిరెడ్డి అన్నారు.

## పేర్లు, రంగులు మార్చడం ఆయనకున్న మానసిక జబ్బేమో

అమరావతి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): విజయవాడలోని ప్రఖ్యాత 'తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం'లో తుమ్మలపల్లి, క్షేత్రయ్యల పేర్లను తొలగించడం తీవ్ర విమర్శలకు దారితీసింది. సీఎం జగన్‌పై సాహితీప్రియులు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో, టీడీపీ అధినేత చంద్రబాబు కూడా స్పందించారు. స్థలం ఇచ్చిన దాత తుమ్మలపల్లి శ్రీహరి గారి పేరు, వాగ్గేయకారుడు క్షేత్రయ్య పేరు... రెండూ తీసేశారని మండిపడ్డారు. కళాక్షేత్రానికి కూడా ఏ దోపిడీదారుడి పేరో పెడతారనుకుంటా అని సెటైర్ వేశారు. ఇలా అన్నింటికి పేర్లు, రంగులు మార్చడం ఆయనకున్న జబ్బేమో! అంటూ వ్యంగ్యం ప్రదర్శించారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు బీజేపీ అభ్యర్థులు వీళ్లే..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: ఏపీ, తెలంగాణలో త్వరలో ఎన్నికలు జరగనున్న పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను భాజపా ప్రకటించింది. ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రుల స్థానానికి సన్నారెడ్డి దయాకర్రెడ్డి, కడప-అనంతపురం-కర్నూలు స్థానానికి నగరూరు రాఘవేంద్ర, శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నానికి పీవీఎన్ మాధవ్‌ను ఎంపిక చేసింది. తెలంగాణలోని హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ స్థానానికి వెంకట నారాయణరెడ్డి పేరును ఆ పార్టీ ఖరారు చేసింది. మిగిలిన స్థానిక సంస్థలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

## ఆపరేషన్ చేశారు.... సర్జికల్ క్లాత్ లోపల వేసి కుట్లు వేశారు




మైలవరం, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): ఓ ప్రముఖ ప్రైవేట్ ఆసుపత్రి నిర్వా కం :అను హాస్పిటల్ లో గత ఎనిమిది నెలల క్రితం మచిలీపట్నానికి చెందిన క్రివిడి శివ పార్వతి (51) గర్భసంచి తొలగింపు ఆపరేషన్ చేయించుకున్నారు. అయితే ఆపరేషన్ అనంతరం అను హాస్పిటల్ డాక్టర్లు సర్జికల్ క్లాత్ ను లోపల ఉంచి కుట్లు వేశారు.అయితే కొన్ని నెలలు గడచిన తర్వాత మహిళకు తరచు కడుపు నొప్పి రావడం మొదలైంది.ఎన్ని సిటీ స్కాన్సు తీసిన ఫలితం లేదు,విజయవాడలో ఆసుపత్రిలో దీనికి ఆపరేషన్ చేయించుగా కడుపులో మీటర్ సుమారు సర్జికల్ క్లాత్ పేగులలో ఉండిపోయింది.అంత పెద్ద క్లాతు కడుపులో ఎలా ఉందో ఆపరేషన్ చేసిన డాక్టర్లు కూడా ఆశ్చర్య వ్యక్తం చేశారు.ప్రాణం కాపాడాల్సిన డాక్టర్లు ఇంత అలసత్వంగా ఎలా ఉన్నారు అని మహిళల తాలూకా బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఎల్‌బీఆర్‌సీఈ అధ్యాపకునికి పీహెచ్‌డీ ప్రదానం



మైలవరం, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో అధ్యాపకులు గా పనిచేస్తున్న, స్థానిక ఎ . కొండూరు మండలం, గోపాలపురం గ్రామం కు చెందిన బి .శివరామకృష్ణ కు పి హెచ్. డి ప్రదానం చేసినట్టు కళా శాల ప్రిన్సిపాల్ కె .అప్పారావు తెలిపారు. ఆచార్య నాగార్జున యూని వర్సిటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో 'క్లౌడ్ కంప్యూ టింగ్ ' అంశం పై ఆయన చేసిన విస్తృతమైన పరిశోధనకు గాను ఈ పి.హెచ్డీ ప్రధానం చేసినట్టు ఆయన తెలిపారు. ç.హెచ్డీ పొందిన బి . శివరామకృష్ణ ను కళాశాల ప్రెసిడెంట్ శ్రీజి .శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కే .హరినాథరెడ్డి, కంప్యూటర్ సైన్సు విభాగాధిపతి డాక్టర్ డి .వీరయ్య, డీన్ అఫ్ ఆకడమిక్స్ ఏం,శ్రీనివాసరావు మరియు ఇతర అధ్యాపకులు అభినందించారు.

## కదం తొక్కిన హిందువులు

### హిందూ జాగరణ యాత్రలో పాల్గొన్న వేలాదిమంది

### పాలకొల్లులో హోరెత్తిన జైశ్రీరామ్ నినాదాలు



పాలకొల్లు, ఫిబ్రవరి 14, మనం ప్రతినిధి: పాలకొల్లు పట్టణంలో వేలాదిమంది హిందువులు కదం తొక్కారు. పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ శ్రీరామాలయం నుంచి పట్టణ వీధుల గుండా హిందువులు ఐక్యతతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇటీవల కాలంలో హిందువులను మతోన్మోధుల ంటూ హిందూయేతర సామాజిక వర్గాలు నిరసన ర్యాలీ నిర్వహించిన విషయం తెలిసింది. దీంతో ఆ ర్యాలీకి నిరసనగా హిందూ జాగరణ యాత్ర పేరుతో వేలాదిమంది హిందువులు పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జైశ్రీరామ్, హర హర మహాదేవ శంభో శంకర నినాదాలతో ఫోన్ ఎత్తారు.... స్వామీజీలు, కరాటే కళ్యాణి, కులమత బేధాలతో లేకుండా హిందు వులు వేలాది మంది ఐక్యతతో పాల్గొని ర్యాలీ నిర్వహించారు. డి.ఎస్.పి రవి మనోహర్ చారి, పోలీస్ సిబ్బందితో శాంతిభద్రతలను పరిరక్షించారు.

## నిరుపేద ఆర్యవైశ్యులకు మాజీ శాసనసభ్యులు రాజగోపాల్ చేతుల మీదుగా నిత్యావసరాల పంపిణీ



జగ్గయ్యపేట, ఫిబ్రవరి 14, మనం న్యూస్: జగ్గయ్య పేట పట్టణంలోని వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తుమ్మలపూడి అలేఖ్య జన్మదినాన్ని పురస్కరి ంచుకొని పట్టణంలోని నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు నిత్యవసర వస్తువుల ను అందించారు. మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ ఆయన సతీమణి శ్రీరామ్ శ్రీదేవి (అమ్మాజీ) చేతుల మీదగా ఈ నిత్యవసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తుమ్మలపూడి అలేఖ్యమణి వాసవి క్లబ్ రీజన్ కార్యదర్శి కొత్త కృష్ణారావు వాసవి క్లబ్ నందనవనం అధ్యక్షులు యశోద నాగార్జున వాసవి కపుల్స్ క్లబ్ కోశాధికారి పెనుమూడి సత్యనారాయణ కొత్త రమేష్ య న్నాకుల మణికంఠ శ్రీకాంత్ కొండ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరి వెంకటేశ్వరుని నిత్యాన్నదాన పథకానికి 50వేల 116 విరాళం



జగ్గయ్యపేట, ఫిబ్రవరి 14, మనం న్యూస్: ఎన్టీఆర్ జిల్లా జగ్గ య్యపేట మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలగిరి శ్రీ వెంక టేశ్వర స్వామి వారి ఆలయ ంలో నిత్యాన్నదాన పథకానికి 50 వేల 116 రూపాయలు విరాళాన్ని అందించారు. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం కు చెందిన జమ్ముల ప్రవీణ్ రెడ్డి రమ్య దంపతులు స్వామివారిని దర్శించుకుని నిత్య అన్నదాన పథకానికి ఈ విరాళాన్ని దేవస్థానం పాలకమండలి చైర్మన్ పసుపులేటి రాధా సుబ్రహ్మ ణ్యేశ్వర రావుకు అందజేశారు. ఆలయ అర్చకులచేప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాన్ని స్వామివారి ప్రసా దాలను శేష వస్త్రాన్ని అందిం చినట్టు ఆలయ పాలకమండలి చైర్మన్ పసుపులేటి రాధా సుబ్ర హ్మణ్యేశ్వర రావు ఆలయ కార్య నిర్వహణ అధికారి సహాయ కమిషనర్ డి శ్రీరామ వరప్రసాదరావులు తెలిపారు.

# అగిన రోడ్డు పనులు పూర్తి చేయాలి

### గిరిజన సంఘం ఆందోళన



డుంబ్రిగుడ, ఫిబ్రవరి 14, మనం న్యూస్: అగిన రోడ్డు పనులు తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అల్లూరి సీత రామరాజు జిల్లా డుంబ్రిగుడ మండలం తూటంగి పంచాయతీ పివిటిజి గ్రామం బల్లగెడ్డలో మంగళవారం గ్రామస్థులతో ఆందోళన చేపట్టారు. ముందుగా గ్రామంలో పర్యటించి అక్కడ ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు టిసూర్యనారాయణ, సిపిఎంపార్టీ మండలకార్యదర్శి ఎస్ పోతురాజు మాట్లాడారు. బల్లగెడ్డ గ్రామంలో రోడ్డు నిర్మాణనికి ట్రైబల్ వెల్ఫేర్ పథకం ద్వారా జర్రా యి గ్రామ జంక్షన్ నుంచిబల్లగెడ్డ వరకు 2021- 2022సంవత్సరంలో 36లక్షలు మంజురైందనికానీ ఇప్పటివరకు కనీసంరోడ్డు పనులు నిర్మాణం పూర్తి కాలేదన్నారు. వైసీపీ ప్రభుత్వంఅభివృద్ధి పనులు చేస్తున్నమని చెప్పడమే తప్ప చేసేదిమాత్రం లేదని వారువి మర్శించారు. ఒక్క ఈ గ్రామమే కాదని ఇదే పంచాయతీకి చెందిన ధాతురు గ్రామ రోడ్డు కూడా ఇలాగే దర్శనమిస్తుందన్నారు. ఇప్పటి కైనాఆగిపోయిన మారుమూలగ్రామల రోడ్లు పనులుప్రారంభించి ప్రజలకు రోడ్డుసౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె సత్యరావు, వి సింహచలం, వి బోనీశ్వరావు,జి ఆనందరావు, కె ఈశ్వరావు, కె సత్తిబాబు, టి రమేష్ అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యూటీఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక




గంగవరం ఏజెన్సీ, ఫిబ్రవరి 14, మనం న్యూస్: గంగవరం మండలం యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక మండల విద్యా వన రుల కేంద్రంలో జరిగింది. ఎన్నిక కార్యక్ర మానికి ఎన్నికల అధికారిగా కె ఆదిరెడ్డి, పరిశీలకులుగా అల్లూరి సీతారామరాజు జిల్లా యుటిఎఫ్ జిల్లా కోశాధికారి కే కృష్ణ హాజర య్యారు. ఈ కార్యక్రమానికి అల్లూరి సీతారామ రాజు జిల్లా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వై విల్సన్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నూతన కార్యవర్గంలో మండల అధ్యక్షుడుగా రఘు బాబు దొర, ఉపాధ్యక్షుడిగా కారం బుజ్జి దొరమహిళా అధ్యక్షురాలుగా ఎల్ రుక్మిణీదేవి ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ రాంబాబు దొరకోశాధికారిగా ఆర్ సత్యనారాయణ రెడ్డి,మరోసారి ఎన్నికయ్యారు. యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్లుగా వెంకన్న దొర, సిహెచ్ రామ కృష్ణారెడ్డి, సిహెచ్ వెంకటేశ్వరరావు, బి జగ్గారెడ్డి, ఎంపికయ్యారు. మండల కార్యద ర్శులుగా ఎల్ రామచంద్రారెడ్డి, పి సత్యనారా యణ, బి నాగేశ్వరరావు, పి గోపీనాథ్, సిహెచ్ సత్యనా రాయణ దొర, కే భవాని, ఎన్ దుర్గాదేవి, ఆడిటర్ గా దాని చిన్నారెడ్డి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి యూటీపీ మండల అధ్యక్షుడు రఘు బాబు దొర అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వై విల్సన్ బాబు మాట్లాడుతూ యుటిఎఫ్ ఎల్లప్పుడూ ఉపాధ్యా యుల పక్షాన ఉంటుందన్నారు. గత 48 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 1 లక్ష 30 వేల సభ్యత్వం కలిగి అతిపెద్ద ఉపాధ్యాయ సంఘం ఉపా. ద్యాయులకు సేవలందించిం దన్నారు. ఎన్నికల అధికారిగా పాల్గొన్న కే ఆదిరెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధ్యాయులకు గంగవ రం మండల శాఖ మెరుగైన సేవలు అంది స్తూమిగిలిన అన్ని శాఖలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. మండల ప్రధాన కార్యదర్శిసిహెచ్ రాంబాబు దొర మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో మండలంలో యుటిఎఫ్ చేసిన కార్యక్రమాలు, పోరాటాలు, రాయబారాలు జిల్లా, డివిజన్‌హాయ్ పోరా టాలలో పాల్గొన్న వివరాల గురించి సవివరంగా నివేదిక రూపంలో వివరించారు. తొలిత ఉపా. ద్యాయ ఉద్యమ నిర్మాతలు చిన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి, నాగటి నారాయణ, టీజీ వాషింగ్టన్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యుటి ఎఫ్ కార్యకర్తలు ఎస్ఆర్ విజయలక్ష్మిసిహెచ్ సత్యవతి, ఎమ్మెస్ సాయిబాబా, పరదా స్వామి దొర, సుమారు 60 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

భీమవరం, ఫిబ్రవరి14, మనం బ్యూరో: నిరుపేదల ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చెయ్యాలని జిల్లా కలెక్టరు శ్రీమతి పి. ప్రశాంతి గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం యలమంచిలి మండలం అబ్బిరాజుపాలెం జగనన్న గృహ నిర్మాణాల లే అవుట్ ను అకస్మిక తనిఖీలు చేసి ,యం పి డి వో కార్యాలయంలో గృహ నిర్మాణాలు పై వివిధ శాఖల అధికారులు ,సచివాలయం డిజిటల్ అసిస్టెంట్లుతో జిల్లా కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.మొదలు పెట్టిన ఇండ్లు తక్కువ ఉండుట పై జిల్లా కలెక్టరు ఆగ్రహాం వ్యక్తం చేశారు. లే అవుట్ లలో మౌలిక వసతులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణాల్లో ప్రతిరోజు స్టేజ్ కన్వర్షన్ జరగాలని బిబిఎల్ నుండి బి ఎల్ కు, బి ఎల్ నుండి ఆర్ ఎల్ కు , ఆర్ ఎల్ నుండి ఆర్ సిలకు ప్రతిరోజు స్టేజ్ కన్వర్షన్ జరిగే విధంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలు తీసుకు రావాలన్నారు. గృహ నిర్మాణ లే అవుట్ లలో అనుకూలమైన చోట్ల బ్రిక్ యూనిట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుని ఏర్పాట్లు చెయ్యాలని జిల్లా కలెక్టరు సూచించారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు, సచివాలయ ఇంజనీరింగు సిబ్బంది క్షేత్ర స్థాయిలోనే ఉండి ఇండ్ల నిర్మాణాలుపైదృష్టపెట్టాలన్నారు.లబ్ధిదార్లను కలసి వారి కున్న సమస్యలు తెలుసుకుని వారి మనో భావాలకు అనుగుణంగా త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తి చెయ్యాలన్నారు. ఇప్పటివరకు ఇల్లు మొదలు పెట్టని లబ్ధి దార్లను కలుసుకుని అవగాహన కల్పించి వారిని ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టేలా చూడాలని ఆమె అన్నారు.మనమడి నాడు - నేడు పనులు వేగవంతం చేయాలని, విద్యార్థిని విద్యార్థులకు విద్యను సక్రమంగా అందించి,మధ్యాహ్నం భోజన రుచికరమైన పదార్ధాలు అందించాలని జిల్లా కలెక్టరు అన్నారు. యలమంచిలి మండలం అబ్బిరాజు పాలెం శివారు నక్కావారిపాలెం ప్రాథమిక పాఠాలలో మనబడి నాడు - నేడు పనులు జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీలు చేశారు.రెండవ విడత మనబడి నాడు -నేడు కార్యక్ర మంలో ప్రభుత్వ పాఠశాలల్లో మంజూరు అయిన పనులు వివరాలను జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల భవనాలు నిర్మాణం కాక పోవడానికి గల కారణాలు తెలుసుకొని ఆ స్థల యజమానులతో జిల్లా కలెక్టరు చర్చించారు.మధ్యాహ్న భోజనం ను జిల్లా కలెక్టరు రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టరు వెంట సమగ్ర శిక్ష ఏ పి సి పి శ్యామ్ సుందర్, ఇంచార్చి గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టరు, డిఇ జి.పిచ్చయ్య, తహశీల్దారు లక్కు. నరసింహా రావు,యం పి డి వోసి హెచ్ త్రిశూలపాణి, గృహ నిర్మాణ శాఖ డి ఇ ఆర్.త్రిమూర్తులు, యంఇవో శు భాకరరావు,సచివాలయండిజిటల్ అసిస్టెంట్లు, తది తరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళంగా అందజేసిన ఎమ్మెల్యే గోరంట్ల



రాజమండ్రి ఫిబ్రవరి 14 (మనం న్యూస్): రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి దత్తత గ్రామమైన శాటిలైట్ సిటీ సి -బ్లాక్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణం నిమిత్తం లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. మొదటి నుండి ఆ గుడి నిర్మాణం గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారి సహాయ సహకారాలతో సాగుతుంది.ఈ సందర్బంగా గోరంట్ల తొందరలో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శాటిలైట్ సిటీ గ్రామ కమిటీ అధ్యక్షులు దార అన్నవరం,ప్రధాన కార్యదర్శి ఎమ్మెస్సార్ శీను,గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు కసినాడ నాగబాబు తదితరులు పాల్గొన్నారు

## గోదావరిలో దూకబోయిన యువకుడిని కాపాడిన ఎంపీ భరత్



రాజమండ్రి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): ఆ యువకుడి హృదయానికి ఏమి గాయమైందో, ఏమి కష్టం వచ్చిందో తెలియదు కానీ తనువు చాలించాలనే కఠోర నిర్ణయానికి వచ్చాడు. అనుకున్నదే తడువుగా తన స్వగ్రామం ఉనకరమిల్లి (నిడదవోలు మండలం) నుండి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు దూరంగా బైక్ పై రాజమండ్రి- కొవ్వూరు రోడ్డు కం రైలు వంతెనపైకి చేరాడు. బైక్ ఒక పక్కన బెట్టి, ఒక్కసారిగా బ్రిడ్జి పై నుండి గోదావరిలో దూకేందుకు సిద్ధమయ్యాడు. సరిగ్గా అదే సమయంలో గోపాలపురంలోని ఒక శుభ కార్యక్రమాలు బయల్దేరిన రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ కంట ఈ దృశ్యం పడింది. అంతే ఆయన వాహనాన్ని ఆపేశారు. కారులో నుండి ఒక్క ఉదుటున దూకి, ఆ వెనువెంటనే ఆ యువకుని కాలర్ పట్టుకుని వెనక్కి లాగారా. ఆ తరువాత యువకుని జబ్బ పట్టుకుని గట్టు (ఫుట్ పాత్)పై నుండి రోడ్డు మీదకు బలంగా లాగారు. అంతే ఎంపీ అనుచరులు ఆ యువకుడిని పట్టుకున్నారు. ఈ హఠాత్పరిణామానికి ఆ యువకుడు హతాశుడ య్యాడు. కొద్ది సేపటి వరకూ షాక్ నుండి తేరుకోలేకపోయాడు. నీకేమి వచ్చింది కష్టమని ఎంపీ భరత్ చాలా అనునయంగా ఆ యువకుడిని అడిగారు. పొంతన లేని సమాధానాలు చెబుతుండటంతో వెంటనే రాజమండ్రి టూ టౌన్ సీఐ టీ గణేష్ కు ఫోన్ చేసి కౌన్సెలింగ్ ఇమ్మని ఎంపీ భరత్ తెలిపారు. ఆటోలో కొంతమంది సహాయంతో నగరంలోని రెండవ పట్టణ పోలీసు స్టేషన్ కు తరలించారు. ఆ యువకుని పేరు అయ్యప్ప అని, తండ్రి పేరు సీతాపతిరావు అని పోలీసులకు చెప్పాడు. తన తల్లిదండ్రులకు ఆరవ సంతానంగా తాను జన్మించానని, తాడేపల్లిగూడెం శశి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రిక్ అండ్ ఎలక్ట్రానిక్స్ పూర్తి చేసి, జడ్చర్ల అరబిందో ఫార్మసీ లో మూడు సంవత్సరాలు జాబ్ చేసినట్టు పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చెప్పాడు. కాగా యువకుడిని కాపాడిన ఎంపీ భరత్ ను పలువురు అభినందించారు.

## ఘనంగా ఆహా సంక్షేమ సంఘం ఏర్పాటు

### హరిదాసు సంస్కృతికి పూర్వ వైభవం తీసుకొస్తాం..

### - లక్ష్మణ్ వెల్లడి



గాంధీనగర్, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): దామోదర సంజీవయ్య 102 వ జయంతి సందర్భంగా ఆంధ్ర హరిదాసు అభివృద్ధి సంక్షేమ సంఘం ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్ర హరిదాసు అభివృద్ధి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేండెం లక్ష్మణ్ తెలిపారు. గాంధీనగర్ లోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన ఆహా సంక్షేమ సంఘం స్థాపిత కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహా వ్యవస్థాపక అధ్యక్షులు మెండెం లక్ష్మణ్ మాట్లాడుతూ రానురాను హరిదాసుల సంస్క ృతి తెలుగు రాష్ట్రాలలో అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తర తరాలుగా సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ గ్రామాన హరి నామ కీర్తనలతో హరిదాసులు సందడి చేసే వారిని చెప్పారు. ప్రస్తుత తరానికి హరిదాసులు అంటే తెలియని పరిస్థితి ఏర్పడిందని విచారణ వ్యక్తం చేశారు. భారతదేశ సంస్క ృతి సంప్రదా యాలనుకాపాడటానికి, తెలుగు రాష్ట్రాల్లో అంతరించిపోతున్న హరిదాసు కలను తిరిగి బ్రతికించడానికి ఈ ఆహా సంక్షేమ సంఘం కృషి చేస్తోందని లక్ష్మణ్ తెలియజేశారు. ఆంధ్ర హరిదాసు అభివృద్ధి సంక్షేమ సంఘం ద్వారా రాష్ట్రంలో ఉన్న హరిదాసులను ఏకతాటిపై తీసుకువచ్చి వారి అభివృద్ధికి పాటుపడటానికి ఈ సంక్షేమ సంఘం ద్వారా కృషి చేస్తామని చెప్పారు.సంస్కృతిని, సంప్రదాయాలను,కళలను కాపాడుతున్న హరిదా సులు అనేక ఆర్థికపరమైన ఇబ్బందులకు గురవుతు న్నారని వారికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందివ్వాలని కోరారు. అలానే మాల దాసు, మాలదాసరి, ప్రక్కన హరిదాసు అని కూడా చేర్చి గెజిట్లో పొం దుపరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.నూతనంగా ఎన్నికైన ఆహా ఉపాధ్యక్షులు కొరివి పుల్లారావు కార్యదర్శి చెవుల నాగరాజు ఉప కార్యదర్శి దాసరి ఎర్రన్న కార్యనిర్వాహక కార్యదర్శి తిరువైపాటి వెంకటేశ్వర్లు, కోశాధికారి జోగి తిరుమలరావు బెండెం బాలకృష్ణ పీఠ వెంకట అప్పారావు దాస్య మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతో కార్యకర్తలకు ముఖాముఖి ఏర్పాటుచేసిన నెహ్రూ అభినందనీయుడు

### చంద్రబాబు పర్యటన ఏర్పాట్లు పర్యవేక్షించిన నియోజకవర్గ పరిశీలకులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి




జగ్గంపేట, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జగ్గంపేట నియోజకవర్గంలో ఈనెల 15,16 తేదీల్లో పర్యటించనున్న నేపద్యంలో జగ్గంపేట నియోజకవర్గ చంద్రబాబు పర్యటన పరిశీలకులుగా నియమితులైన రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి. మరో పరిశీలకులు రాష్ట్ర టిడిపి కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ తో కలిసి మంగళవారం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లు పరిశీలించారు. బాహుబలి ఎద్దులతో ప్రత్యేకంగా తయారు చేయించిన ఎడ్ల బండిని పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ రాక్షస పరిపాలనలో ప్రజలందరూ ఇదేం కర్మ రా రాష్ట్రానికి అని బాధపడుతున్నారని ఈ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే విధంగా పర్యటన అడ్డుకోవడం, మైకులు లాక్కోవడం, వాహనాలు సీజ్ చేయడం లాంటి కార్యక్రమాలతో ప్రతిపక్షాలను అడ్డుకుంటుందన్నారు. ఈ రాక్షస పరిపాలన అంతమొం దించడానికి చంద్రబాబు రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ రా మన రాష్ట్రానికి కార్యక్రమం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తీసుకోవడం అందు లో భాగంగా జగ్గంపేట నియోజకవర్గం లో 15, 16 తేదీల్లో పర్యటించడం జరుగుతుందని 15వ తేదీన ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని అదేవిధంగా సీనియర్ నాయకులు జ్యోతుల నెహ్రూ బ్రహ్మాండంగా ఏర్పాట్లు చేస్తున్నారని ముఖ్యంగా 16వ తేదీ అధినేతతో కార్యకర్తలకు ముఖాముఖి అదేవిధంగా ఫోటోలు తీసుకునే సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని కొనియాడారు. నెహ్రూ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ చంద్రబాబు మధ్యాహ్నం మూడు గంటలకు మధురపూడి విమానాశ్రయం నుండి బయలుదేరి గుమ్మలదొడ్డి చేరుకుంటారని అక్కడ మహిళ ల మంగళ హారతులు అందుకుని గోకవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి కొత్తపల్లి మీదుగా రాజపూడి చేరుకుని అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం జగ్గంపేట చేరుకుని భారీ బహిరంగ సభలో మాట్లాడి జ్యోతుల నవీన్ క్యాంప్ ఆఫీస్ లో రాత్రి బస చేసి మర్నాడు 16వ తేదీ కాకినాడ రోడ్ లోని హెచ్పి. బంకు పక్కన పాలకుర్తి సురేష్ ఖాళీ స్థలంలో జగ్గంపేట నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం, అనంతరం పెద్దాపురం బయలుదేరి వెళ్తారని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, కన్నబాబు, కొత్త కొండబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, దాపత్తి సీతారామయ్య, కుదపవాసు, మండపాక అప్పన్న దొర, కురుమళ్ళ నాగేశ్వరరావు, వై బోగుల శ్రీనివాస్ యాదవ్, గల్లా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులకు చైర్మన్ రాఘవేంద్ర శంకుస్థాపన



జగ్గయ్యపేట, ఫిబ్రవరి 14, మనం న్యూస్: జగ్గయ్యపేట పట్టణంలోని ఆరవ వార్డులో సుమారు 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఈ రోడ్డు 2 5 6 వార్డులను అనుసంధానం చేస్తూ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రా ను న్న రోజుల్లో జగ్గయ్య పేట పట్టణంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. స్వచ్ఛ జగ్గయ్యపేటలో భాగంగా పబ్లిక్ టాయిలెట్స్ ను ప్రారంభించిన చైర్మన్ రాఘవేంద్ర జగ్గయ్య పేట పట్టణాన్ని స్వచ్ఛ జగ్గయ్యపేటగా తీర్చి దిద్దటంలో భాగంగా స్థానిక చెరువు బజార్ మినీ బైపాస్ కూడలిలో నూతనంగా నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్ ను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ప్రారంభించారు. స్వచ్ఛ జగ్గయ్యపేటగా పట్టణాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అలానే పట్టణంలో పూర్తిగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ప్రధాన రహదారిలో ఇరువైపులా చెట్లు నాటడం వాటి సంరక్షణ బాధ్యతలు చేపట్టామని చెరువు సుందరీకరణ పనులను చేపట్టామనిశాసనసభ్యులు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సూచనలు సహకారంతో పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు చైర్మన్ రాఘవేంద్ర అన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ లు తుమ్మల ప్రభాకర్, హఫీ జున్నిసా పట్టణ వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్ కౌన్సిల్ సభ్యులు వట్టెం మనోహర్ పాకాల పాటి సుందరమ్మ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు తన్నీరు నాగేంద్ర పఠాన్ ఫిరోజ్ ఖాన్ వేముల విజయ్ గింజపల్లి కృష్ణ కాటకాని నరసింహారావు మున్సి పల్ కమిషనర్ వి.వి శివ కోటేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## పాలకవర్గ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర



జగ్గయ్యపేట, ఫిబ్రవరి 14, మనం న్యూస్: నూతన పాలకవర్గ శిలాఫలకాన్ని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆవిష్కరించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఏర్పడిన కౌన్సిల్ సభ్యుల పేర్లు ఉన్న శిలాఫలకాన్ని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర లాంచనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గం ఏర్పడటానికి ఎంతో కృషి చేసిన శాసనసభ్యులు ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను కు అలానే నూతన కౌన్సిల్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నూతన పాలకవర్గం ఏర్పడిన ఈ ఏడాది కాలంలో 14 కోట్ల రూపాయల వ్యయం తో పట్టణంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. ముఖ్యంగా జగ్గయ్య పేట ప్రజల చిరకాల వాంఛ అయిన కృష్ణా జలాలను నూరు శాతం ప్రజలకు అందించిన ఘనత తమ కౌన్సిల్కె దక్కుతుందని అన్నారు . రా ను న్న రోజుల్లో శాసనసభ్యులు సామినేని ఉదయభాను సలహాలతో కౌన్సిల్ సభ్యుల సూచనలు తో జగ్గయ్యపేట పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడుపుతామని చైర్మన్ రాఘవేంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తు మ్మల ప్రభాకర్, హఫీ జున్నిసా, కౌన్సిల్ సభ్యులు కో ఆప్షన్ సభ్యులు మున్సి పల్ కమిషనర్ వివి శివ కోటేశ్వరరావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ నాయకత్వానికి మాడగడ గ్రామస్తుల సంపూర్ణ మద్దతు

**హాత్ సే హాత్ జోడో యాత్రలో శాంత కుమారి**



డుంబ్రిగుడ (అరకులోయ), ఫిబ్రవరి 14, మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ నాయకత్వానికి మాడగడ గ్రామస్తులు సంపూర్ణ మద్దతు తెలిపారని హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాచిపెంట శాంత కుమారి తెలిపారు. జిల్లాలోని అరకువేలి మండలం మాడగడ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ 2 నెలల పాటు నిర్వహించనున్న హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం 3వ రోజు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గిరిజన విభాగ రాష్ట్ర చైర్మన్ పాచిపెంట శాంతకుమారి నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు బొట్టు పెట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గిరిజన హక్కులు చట్టాలు సంపూర్ణంగా అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని గ్రామస్తులకు తెలియజేశారు. గిరిజన ప్రజల బ్రతుకు మార్చేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ ధోరణి పాలనపై దండయాత్ర అని పేర్కొన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని అధిక ధరలతో సామాన్య గిరిజన ప్రజలు కొని తినలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. కనుక ప్రతి ఒక్క గిరిజన ప్రజలు ఈ యాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని బిజెపి, వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని ఆమె పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ సందేశాన్ని ఇంటింటికి పంచి గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ విధివిధానాలను తెలియజేశారు. ఈ కార్యక్రమలో పిసిసి డెలిగేట్ మెంబర్ పాచిపెంట చిన్నస్వామి, అరకువేలి మండల అధ్యక్షుడు బోయి మోహనరావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కోర్రా రఘురాం, మండల మహిళ ఉపాధ్యక్షురాలు గుంజుడి గేనమ్మ, జి అప్పలమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయి రఘు, జంపరంగి వెంకటబాబు, గుంజుడి సుబ్బారావు, ఎస్ తమ్మన, తేడాబారికి భీమవరం, శెట్టి రామచంద్ర రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ప్రజలకు రైల్వే శాఖ విజ్ఞప్తి

తిరుపతి, ఫిబ్రవరి 14, మనం న్యూస్: భారతీయ రైల్వేల తరపున దక్షిణ మధ్య రైల్వే సాధారణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న విషయం ఏమనగా జాతీయ ఆస్తులకు నష్టం లేదా విఘాతం కలిగించే సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని అలాగే జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఇటువంటి కార్యకలాపాలను అరికట్టేందుకు సహకరించాలని ప్రజలకు సంబంధించిన ఆస్తులను రక్షించాలని దక్షిణ మధ్య రైల్వే సాధారణ ప్రజలను అభ్యర్థిస్తున్నారు . ఇటీవల కాలంలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లపై గుర్తు తెలియని వ్యక్తులు రాళ్ల పై దాడి చేస్తున్న ఘటనలు మరియు అటువంటి ఘటనలు వెలుగులోకి వచ్చిన దృష్ట్యా రైల్వే శాఖ ఈ మేరకు ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది. దేశంలోని ప్రతిష్టాత్మకమైన సంస్థలలో భారతీయ రైల్వేలు ఒకటి. భారత దేశ ప్రజలకు 160 సంవత్సరాల నుండి రవాణా రంగంతో పాటు వివిధ రకాలైన సేవలు చేయడమే కాకుండా దేశ ప్రగతికి ఎంతో దోహదపడుతున్నాయి. దేశంలోని వివిధ ప్రదేశాలను రైలు మార్గాలతో కలుపుతూ మిలియన్ల మంది ప్రయాణీకులకు సురక్షితమైన మరియు తక్కువ ఖర్చుతో కూడిన రవాణాను అందిస్తుంది. దేశంలో కోవిడ్-19 మహమ్మారి అత్యంత క్లిష్టమైన పరిస్థితులు ఉన్న సమయంలో దేశమంతా లాక్‌డౌన్ బరిలో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితుల్లో కుడా భారతీయ రైల్వే సేవాదృక్పథంతో దేశ ప్రయోజనాల దృష్ట్యా రైలు సేవలను 24 గంటలూ నడిపింది. వివిధ సరుకుల సరఫరా సమతుల్యం చేయడానికి గాను అవసరమైన వస్తువుల లభ్యతను దృష్టిలో ఉంచుకొని దేశవ్యాప్తంగా ప్రజలకు నిత్యావసర వస్తువులను రవాణా చేయడం జరిగింది. అయితే, ఇటీవల కొన్ని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులు విచ్చలవిడిగా వందే భారత్ రైళ్ల పై రాళ్లదాడి వంటి ఘటనలకు పాల్పడడంతో రైళ్ల కు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ రకమైన సంఘ వ్యతిరేక చర్యల మూలాన సాధారణ ప్రజలకు అసౌకర్యాన్ని కలిగించడమే కాకుండా, రైళ్లు మరియు రైల్వే స్టేషన్లు, ప్రజల ఆస్తుల నష్టం జరిగినట్టే ఎందుకంటే ఇవన్నీ ప్రజల డబ్బుతో నిర్మించి ప్రజల కొరకు సేవలు అందిస్తున్నాయి. ఈ దాడుల మూలాన కల్గిన నష్టాన్ని తిరిగి ప్రజలే భరించవలసి ఉంటుంది. కాబట్టి ప్రజలకు సంబంధించిన ఆస్తులకు నష్టం కలిగించవద్దని రైల్వే శాఖ ప్రజలకు విజ్ఞప్తి చేస్తోంది. ఈ అంశంలో రైళ్ల పై రాళ్లు విసరటం లేదా రువ్వడం వంటి దుశ్చర్య కార్యకలాపాలకు పాల్పడటం ద్వారా రైల్వే ఆస్తులకు నష్టం కలిగించవద్దని దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి చేస్తోంది. రైలు ప్రయాణీకులకు సురక్షితమైన ఇబ్బందులు లేని రైలు ప్రయాణాన్ని అందించేందుకు సాధారణ ప్రజలతో పాటు రైలు వినియోగదారుల సహకారం వుండాలని దక్షిణ మధ్య రైల్వే ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ విజ్ఞప్తి చేయడంతో పాటు అభ్యర్థిస్తోంది.

## గనుల లూటీ కోరులను ఎన్నికల్లో ఓడించండి



బళ్లారి, ఫిబ్రవరి 14, మనం ప్రతినిధి: ఆంధ్ర-కర్ణాటక సరిహద్దు ప్రాంతాల్లో మైనింగ్ కార్యకలాపాలను నిర్వహించి, వేలకోట్ల రూపాయలు సంపాదించిన, అక్రమార్కుడు గాలి జనార్దన్ రెడ్డి పార్టీని ఎన్నికల్లో ఓడించాలని, టపాల్ మైన్స్ లీజు దారుడు టపాలు గణేష్ పేర్కొన్నారు. మంగళవారం పత్రిక భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సంవత్సరాలు గడిచిపోతున్న, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెతక వైఖరి విధానం వల్ల, అక్రమ మైనింగ్ ద్వారా నష్టపోయిన లీజు దారులకు, న్యాయం జరగడంలేదని వాపోయారు. సంవత్సరాలు గడిచి పోయిన, దేశంలోనే అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన, అటు ఆంధ్ర ఇటు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు ఎలాంటి చర్యలకు పాల్పడకపోవడంతో, పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. సిబిఐ కోర్టు, సుప్రీం కోర్ట్, సరిహద్దు వివాద పరిష్కరణ కోసం సర్వేని నిర్వహించి బార్డర్ గుర్తించి, అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించిన, బళ్లారి జిల్లా అధికారి, మైనింగ్ ఉన్నత స్థాయి అధికారులు కనీసం స్థల పరిశీలన చేయకపోవడం ఎంత శోచనీయమని ఆగ్రహం చేశారు. అక్రమ మైనింగ్ పై నాటి ప్రభుత్వ సర్వేయర్ గా పనిచేసిన ధరప్ప నాయక్, 20 ఎకరాల మేరకుగాలి జనార్దన్ రెడ్డి కంపెనీ ఆక్రమణ చేసుకున్నట్టు సర్వే రిపోర్టు ఇచ్చినట్టు, మరిఅధికారి ధరప్ప నాయక్ గాలి జనార్దన్ రెడ్డి పార్టీ తరపున పోటీ చేయడంలో ఉన్న అంతరార్థం ఏమిటో ఆయనే బదులు చెప్పాలని సవాల్ విసిరారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా కు ఫిర్యాదు చేస్తా. త్వరలో బళ్లారి కి విచ్చేస్తున్న కేంద్ర హోమ్ మినిస్టర్ అమిత్ షాను కలిసి జిల్లాలో నెలకొన్న అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై వివరించడంతోపాటు, కఠిన చర్యలకు వినతి పత్రాన్ని సమర్పిస్తానని, ఈ సందర్భంగా టపాలు గణేష్ విలేకరులకు తెలిపారు.

## అవార్డు గ్రహీతకు సన్మానం



కదిరి, ఫిబ్రవరి 14, మనం న్యూస్: కదిరి పట్టణంలోని కోర్టు రోడ్డు నందు గల రిషిత చిన్న పిల్లల హాస్పిటల్ డాక్టర్ సి వి మదన్ కుమార్ కి రెండు రోజుల క్రితం గోవా రాష్ట్రంలో గ్లోబల్ ట్రస్ట్ వారు అఖిల భారత స్థాయిలో వివిధ స్థాయి లో సేవ చేసిన వారికి భారతీయ సేవ రత్న అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా కోవిడ్ సమయంలో దాదాపు 10 వేల మంది ప్రజలకు ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో సలహా సూచలను అందించడం, 100 మంది చిన్న పిల్లలకు గుండె జబ్బులు కలిగిన వారికి ఉచిత ఆపరేషన్ చేయించడం , అదేవిధంగా రోటరీ క్లబ్ ద్వారా వివిధ రకాల సేవలు అందించినందుకు గాను డాక్టర్ మదన్ కుమార్ కి భారతీయ సేవ రత్న అవార్డు తో సత్కరించి నందుకు వారి నివాసంలో కలిసి శాలవ పూల మాలల తో వైస్సార్సీపీ కదిరి పట్టణ అధ్యక్షులు కె ఎస్ బహవుద్దీన్, వైస్సార్సీపీ రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి లింగాల లోకేశ్వర్ రెడ్డి, వీరితో పాటు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘ సంయుక్త కార్యదర్శి ,వైస్సార్సీపీ బి సి నాయకులు మెరువ నాగమల్లు, వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సి ఎం షఫీ, 14 వ వార్డు కౌన్సిలర్ మహబూబ్ బాషా, కదిరి టౌన్ వైస్సార్సీపీ బూత్ మేనేజర్ అన్సర్ వలి, ఎన్ పి కుంట మండల మాజీ ఎం పి పి మోహన్ రెడ్డి, వైస్సార్సీపీ మైనారిటీ నాయకులు సాదీ అన్వర్, మస్తాన్ ఖాన్, జీలాన్, బషీర్,బాబజాన్,సోషల్ మీడియా నియోజకవర్గ నాయకులు ముబారక్, పవనకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధుల నివారణలో బాగాస్వాములవుదాం

తిరుపతిటౌన్, ఫిబ్రవరి 14, మనం న్యూస్: రోజురోజుకు క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న నేపథ్యంలో క్యాన్సర్ వ్యాధుల నివారణలో, ప్రారంభదశలోనే గుర్తింపు, వైద్య చికిత్స అందించడంలో బాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి అన్నారు.దేశ వ్యాప్తంగా ఫిబ్రవరి 14 ను ఆయుష్మాన్ భారత్ సంయుక్తంగా హెల్త్ మేళా సందర్భంగా మంగళవారం ఉదయం స్థానిక బైరాగిపట్టెడ అర్బన్ హెల్త్ సెంటర్ నుండి సైకిల్ ర్యాలీని జిల్లా కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ నమోదు 10 శాతంగా ఉందని సైక్లింగ్ చేయడం వల్ల క్యాన్సర్ సంబందిత మరణాలను 45 శాతం నిరోదానికి సహాయ పడుతుందని సర్వేలు సూచిస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం క్యాన్సర్ నివారణ, ప్రథమ స్థాయిలోనే గుర్తించడం, సైక్లింగ్ నిర్వహించడం వంటి కార్యక్రమాలను నిర్వహించాల్సి ఉందని అన్నారు.మన జిల్లాకు ప్రత్యేకత ఉందని క్యాన్సర్ ఆసుపత్రులు స్విమ్స్, టాటా వంటివి అందుబాటులో ఉన్నాయని క్యాన్సర్ గుర్తింపుకు, చికిత్సకు ప్రాధాన్యత ఇవ్వడానికి త్వరలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను చేపట్టనున్నామని ఇందులో అత్యధిక ప్రాముఖ్యత 45 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి ఇవ్వనున్నామని అన్నారు. ఇప్పటికే జిల్లాలో రెండు పింక్ బస్సులు ఉన్నాయని మరో రెండు అవసరమని ప్రభుత్వానికి నివేదించామని త్వరలో వైద్య సిబ్బందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ప్రజలు ముఖ్యంగా శారీరక శ్రమకు ప్రాధాన్యతను ఇవ్వాలని ఆరోగ్యవంతంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో డి.ఎం అండ్ హెచ్.ఓ. శ్రీహరి, డా.శ్రీనివాస రావు, డి.ఐ.ఓ. శాంత కుమారి, డి.ఎస్.ఓ. హర్షవర్ధన్, వైద్యాధికారులు, సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై ర్యాలీ.. హెల్త్ మేళా కార్యక్రమం



గోరంట్ల, ఫిబ్రవరి 14, మనం న్యూస్: సైక్లింగ్ చేయడం వల్ల జీవితంలో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ఎన్నో రోగాలను నయమవుతాయని డాక్టర్ సుప్రిత పేర్కొన్నారు.. పట్టణంలో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ సుప్రీత ఆధ్వర్యంలో పట్టణంలో స్థానిక వైద్య ఆరోగ్య కేంద్రం వద్ద నుండి బస్టాండ్ సర్కిల్ వరకుసైకిల్ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సర్కిల్లో మానవహారంగా ఏర్పడి సైక్లింగ్ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయనిఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ సుప్రిత మాట్లాడుతూ.. ప్రతిరోజు సైకిల్ తొక్కడం వల్ల గుండె జబ్బు ,క్యాన్సర్, డయాబెటిక్,కు సంబంధించిన వ్యాధులు దూరమవుతాయని, అందుకే ప్రతి ఒక్కరూ ఉదయం దాదాపు రెండు మూడు కిలోమీటర్లు సైక్లింగ్ ఆరోగ్యానికి చాలా మంచిదని, మహిళలు రోజు సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యానికి సంబంధించిన విషయాలలో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి ,మీనాక్షి, వెంకటేశ్వర్లు, రంగనాథ్, భాస్కర్, శ్రీనివాస్, ఆశా వర్కర్లు ,ఎం ఎల్ హెచ్ పి లు, ఎంపీహెచ్ ఎ.ఎం, తదితరులు పాల్గొన్నారు

## మండలి ఎన్నికల నిర్వహణలో చిన్న పొరపాటు కూడా జరగరాదు



తిరుపతిటౌన్, ఫిబ్రవరి 14, మనం న్యూస్: శాసనమండలి ఎన్నికలలో నిర్వహణలో విధులు కేటాయించిన అధికారులు, సిబ్బంది చిన్నపొరపాటుకు కూడా తావివ్వరాదని కేటాయించిన విధులను ఎప్పటికప్పుడు అవగాహనతో నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజీ అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో ఎన్నికల విధులు కేటాయించిన ప్రత్యేక అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశమై ఎన్నికల నిర్వహణపై పలు సూచనల చేశారు. జె.సి. మాట్లాడుతూ ప్రధానంగా పోలింగ్ మెటీరియల్ సిద్ధం చేయడం వాటిని సక్రమంగా పోలింగ్ కేంద్రాలకు అందించడం ప్రణాళిక ప్రకారం జరగాలని అన్నారు. పి.ఓ. లకు, ఎ.పి.ఓ. లకు ఆర్.డి.ఓ. ల సమక్షంలో ఎన్నికల నిర్వహణపై శిక్షణను ఇవ్వనున్నామని, ఈ శిక్షణను రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ వి.ఆర్.చంద్రమౌళి నిర్వహించనున్నారని సూచించారు. ఈ ఎన్నికలు బ్యాలట్ పేపర్లతో జరగనున్నాయని అన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలుపై అధికారులు పోలీస్ యంత్రాంగం రోజు వారి నివేదికలను అందించాల్సి ఉంటుందని అన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్.పి. కులశేఖర్, డి.ఆర్.ఓ. శ్రీనివాసరావు, రిటైర్డ్ జెసి (ట్రైనర్) .ఆర్.చంద్రమౌళి, నగర పాలక డిప్యూటీ కమీషనర్ చంద్ర మౌళీశ్వర రెడ్డి, తుడా సెక్రటరీ లక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి ప్రతాప్ రెడ్డి, ఎ.ఓ. సుబ్రహ్మణ్యం, ఎన్నికల తహశీల్దార్ పరమేశ్వర స్వామి, డి.టి. విజయభాస్కర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## 125 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలి

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): విజయవాడలో మార్చి 24న ఐలాపురం కన్వెన్షన్ హాల్ నందు జరిగే దళిత గిరిజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేసేన్నీ జయప్రదం చెయ్యండి. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అండ్ తెలుగు రాష్ట్రాల చైర్మన్ పేరు పోగు వెంకటేశ్వరరావు మాదిగరాష్ట్ర పర్యటనలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా లో, ఇబ్రహీంపట్నంలో పత్రికా సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విజయవాడ నగర నడిబొడ్డున భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పేరుతో స్మృతి వనం ఏర్పాటు చేసి అందులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం ఇది తెలుగు వారు గర్వించదగ్గ విషయం.సాటి మనుషులను జంతువుల కంటే హీనంగా చూస్తున్నా ఈ కుల వ్యవస్థపై తిరుగుబాటు చేసి విజయ బావుటా ఎగరవేసిన సాంఘిక విప్లవకారుడు బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని స్మృతి వనంలో ఏర్పాటు చేయటం ప్రభుత్వాన్నీ అభినందిస్తున్నాం. బిఆర్ అంబేద్కర్ ప్రతిపాదించి ప్రవేశపెట్టిన రిజర్వేషన్లను అమలు చేయడంలో కీలకపాత్ర వహించిన బాబు జగ్జీవన్ రామ్ 125 అడుగుల విగ్రహాన్ని కూడా అంబేద్కర్ విగ్రహాన్ని పక్కనే ఏర్పాటు చేసి సామాజిక మార్పు కోసం పనిచేసిన బిఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రావు దళిత గిరిజనులకు రెండు కళ్ళుగా పని చేస్తున్నారని వారిని విడదీయటం వలన దళిత వర్గాలలో చీలికొచ్చే ప్రమాదం ఉన్నదని, దళితుల ఆత్మగౌరవానికి విఘాతం కలిగించే ఇలాంటి విషయంలో ప్రభుత్వాలు మరింత శ్రద్ధ చూపి వాళ్ళిద్దరిని సమాన దృష్టితో ప్రభుత్వం చూడాల్సిన అవసరం ఉందని ,ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వా స్పందించి దళితుల ఆత్మగౌరానికి ప్రతిరూపాలైన బి ఆర్ అంబెద్కర్ ,బాబు జగజీవన్ రామ్ విగ్రహాలను రెండు ఒకే చోట పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. భవిషత్ కార్యాచరణ కోసం మార్చ్ 24 న విజయవాడలో జరిగే రౌండ్ టేబుల్ సమావేసేన్ని జయప్రదం చెయ్యాలని కోరుకుంటున్నాము.

ఈ సమావేశయంలో ఏపీ ఎమ్మార్పీఎస్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు మందా నాగ మల్లేశ్వరరావు, మైలవరం నియోజకవర్గం అధ్యక్షులు నల్లమోతు సురేష్, కంభంపాటి కిరణ్, జి కొండూరు మండల అధ్యక్షులు కోపురు ఏడు కొండలు, కొండూరు లక్ష్మణ్, పల్లి సత్యనారాయణ, ఇరుకు మహేష్, నల్లమోతు డేనియల్, చాట్ల శ్రీను, గుద్దేటి మధుసూదన్, కోపురు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన




ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏపిటిఎఫ్ ఇబ్రహీంపట్నం మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాసిం మాట్లాడుతూ విద్యారంగంలో ప్రభుత్వం అమలుపరుస్తున్న నూతన విధానాలు రాష్ట్రంలో విద్యాభివృద్ధికి దోహద పడకపోగా తీవ్రంగా నష్టపరుస్తున్నాయని రాష్ట్రంలో తెలుగు మీడియం మరియు ఇంగ్లీష్ మీడియం. ఎ మీడియంలో పాఠశాలలు నడుస్తున్నాయో విద్యార్థులకు ఏ మీడియంలో బోధించాలో తెలియని పరిస్థితి నెలకొన్నది. రాష్ట్రంలో మూడు, నాలుగు, ఐదు తరగతుల విలీనం తర్వాత ఏర్పడిన అదనపు పోస్టులను భర్తీ చేయకపోగా తాత్కాలికంగా పని సర్దుబాటు పేరుతో కాలక్షేపం చేయటం దారుణం. ఈ సందర్భంగా సిబిఎస్ ను రద్దు చేయాలని ఉపాధ్యాయులకు అదనపు పని భారాన్ని తగ్గించాలని, పెండింగ్ లో ఉన్న పి ఎఫ్, ఏపీజిఎల్ఐ సరెండర్ లీవ్, బకాయిలను వెంటనే చెల్లించాలని నూతన డిఎస్సీనీ ప్రకటించాలని ప్రధానమైన 16 డిమాండ్లతో తాహాసిల్దార్ కార్యాలయంలో మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్షులు టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## 16 ఎర్రచందనం దుంగలతో నలుగురు స్మగ్లర్లు అరెస్ట్



తిరుపతి, ఫిబ్రవరి 14, మనం న్యూస్: అన్నమయ్య జిల్లా పరిధిలో బాలపల్లి రేంజ్ లో టాస్క్ ఫోర్స్ అధికారులు 16 ఎర్రచందనం దుంగలతో పాటు నలుగురు స్మగ్లర్లను అరెస్టు చేశారు వీరి నుంచి ఇన్నోవా వాహనం ఒక ద్విచక్ర వాహనం 80000 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ చక్రవర్తి ఆదేశాల మేరకు ఆర్ఐ కృపానంద టీం అన్నమయ్య జిల్లా రాజంపేట సమీపంలో బాలపల్లి రేంజ్ తుని కొండ ఫారెస్ట్ లో పరిధిలో కూంబింగ్ చేస్తుండగా కొంతమంది ఇన్నోవా కారులో ఎర్రచందనం దుంగలను లోడ్ చేస్తూ కనిపించారు వారిని చుట్టుముట్టి దుంగల తో పాటు ఇన్నోవా కారు హీరో మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని వారి నుంచి 80000 రూపాయల నగదును రికవరీ చేశారు. దీనికి సంబంధించి నలుగురు స్మగ్లర్లను అరెస్టు చేశారు. వారిని రైల్వే కోడూరు మండలం నాగోల వెంకటరెడ్డి 31, బొడ్డు శ్రీనివాసుల రెడ్డి 37, మిరియాల నాగేంద్రబాబు 33, ఓబులవారిపల్లె మండలం అరికల మహేంద్ర 26, అనే పేర్లు గల నిందితులను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి సీఐ చంద్రశేఖర్ దర్యాప్తు చేస్తున్నారు.

## నారాయణ విద్యాసంస్థలో ఉచిత మెగా దంత వైద్య శిబిరం



కుప్పం, ఫిబ్రవరి 14, మనం న్యూస్: : కుప్పం మునిసిపాలిటీ సంబంధించి 22వ వార్డు నందు నారాయణ విద్యాసంస్థల్లో కౌన్సిలర్ సురేష్ ఆధ్వర్యంలో కుప్పం టౌన్ ప్రసిద్ధ శాంతి దంత వైద్యశాల వారిచ్చే ఉచిత దంత వైద్య శీబిరం కార్యక్రమాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని అన్ని విధాలుగా సహకరించిన నారాయణ విద్యాసంస్థలు ప్రిన్సిపల్ విజయకుమార్ మరియు ఉపాధ్యాయ బృందానికి ముఖ్యంగా డాక్టర్ సుదర్శన్ ,డాక్టర్ దివ్య , మిత్రులు నందీశ్వర్ పెట్రోల్ బంక్ అధినేత వినీల్ ,డాక్టర్ నరేష్ విజయ్ సురేష్ ధనరాజ్ కిషోర్ హృదయపూర్వక కృత్ఞతలు తెలియచేస్తున్నారు

## అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం 10వ మహాసభలు జయప్రదం చేయండి

● బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి, ఫిబ్రవరి 14, మనం న్యూస్: మండల కేంద్రంలోని నీర్పాకోట, పుచ్చలపల్లి, సుందరయ్య గిరిజన కాలనీలో అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నలుగురి రమణయ్య ఆధ్వర్యంలో మంగళవారం జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15, 16 ,17 తేదీలలో జరుగు జిల్లా మహాసభలను విజయం వంతం చేయవలసినదిగా మండల నాయకులను కోరారు. మండలంలోని ప్రతి పంచాయతీ నుండి వ్యవసాయ కార్మికులు వచ్చి జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంఘం మండల అధ్యక్షులు సమ్మెటి తిరుపాలు. మండల కార్యదర్శి సుబ్బయ్య, నాయకులు బాల గురవయ్య, సిసింద్రీ, నరేష్, సురేష్, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానం వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన చైర్మన్, ఈవో





కాణిపాకం, ఫిబ్రవరి 14, మనం న్యూస్: స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం నుండి శ్రీ భ్రమరాంభిక మల్లికార్జున స్వామి వారి దేవస్థానం శ్రీశైలం స్వామివారికి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు తేదీ -14-02.2023 న ఉదయం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన కాణిపాకం దేవస్థానం చైర్మన్ మోహన్ రెడ్డి మరియు కార్యనిర్వాహనధికారి వెంకటేశు, కుటుంబ సమేతంగా స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో శ్రీశైల దేవస్థానం చైర్మన్ చక్రపాణి రెడ్డి, ఈ.వో లవన్న, కాణిపాకం దేవస్థానం బోర్డు సభ్యులు అనిత, రామసుబ్బమ్మ, సూపర్డెంట్ కోదండపాణి, బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

● ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ కె. సంతోష రావు





తిరుపతి, ఫిబ్రవరి 14, మనం న్యూస్: విద్యుత్ ఉద్యోగులు వివిధ క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం వుందని ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. తిరుపతిలో ఈనెల 14వతేదీ నుంచి 16వతేదీ వరకు మూడు రోజులపాటు జరిగే ఆంధప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్స్ ఇంటర్ సర్కిల్ ఉమెన్ గేమ్స్ కల్చరల్ కాంపిటీషన్స్ టోర్నమెంట్ 2022-23 ప్రారంభ కార్యక్రమం సోమవారం ఎపిఎస్ పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఎండి కె. సంతోషరావు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు ఒకవైపు ఇంటి బాధ్యతలు, మరోవైపు కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ క్రీడల్లో పాల్గొనేందుకు సమయాన్ని కేటాయించడం అభినందనీయమని కొనియాడారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమే అయినప్పటికీ స్నేహపూరిత వాతావరణంలో గెలుపే లక్ష్యంగా పోటీల్లో పాల్గొనాలని సూచించారు. ఉద్యోగులు ఉల్లాసంగా పోటీల్లో పాల్గొంటూ ఆరోగ్యం, క్రమశిక్షణ, ఐకమత్యంతో విధులు నిర్వహిస్తూ వినియోగదారులకు మెరుగైన సేవలతో సంస్థ అభివృద్ధికి తమవంతు చేయూతనందించాలని కోరారు. ఈ సందర్భంగా డైరెక్టర్ (ఫైనాన్స్) వి.ఎన్. బాబు మాట్లాడుతూ ఉద్యోగులు క్రీడల్లో పాల్గొనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకుంటూ విధి నిర్వహణలో ఉద్యోగులు అత్యుత్తమ సేవలందించాలని కోరారు. ఉద్యోగులు సంపూర్ణ ఆరోగ్యంతో విధులు నిర్వహించడం ద్వారా సంస్థ అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. ఉద్యోగులు మానసిక ప్రశాంతతతో విధులు నిర్వహిస్తూ సంస్థకు మెరుగైన సేవలందించాలని కోరారు. అనంతరం డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) కె. శివప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు క్రీడలతో పోటీతత్వం ద్వారా బలహీనతల్ని అధిగమించేందుకు అవకాశం వుంటుందని తెలిపారు. క్రీడల్లో రాణించేందుకు ప్రతి ఒక్కరికీ క్రమశిక్షణ అవసరమన్నారు. క్రీడాకారులు ఉల్లాసంతో క్రీడల్లో పాల్గొంటూ, మనస్సు నిండా ఆనందాన్ని నింపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు డి.ఎస్. వరకుమార్, డి.వి. చలపతి, కె. గురవయ్య, కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని, కె. విజయ కుమార్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎ. రాధాజయశ్రీ, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె. లావణ్య లక్ష్మి, జనరల్ మేనేజర్లు విఆర్కే రాజు, ఆదిశేషయ్య, జానకిరామ్, రమణాదేవి, సత్యనారాయణ, పద్మ, శారద, శోభావాలెంటీనా, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్, స్పోరట్స్ కౌన్సిల్ అధ్యక్షుడు ఎం. కృష్ణా రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, స్పోరట్స్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి కె. వాసుదేవ రెడ్డి, స్పోరట్స్ ఆఫీసర్ కుమార వడివేలు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వాసురెడ్డి, విజయన్, సురేష్, సుబ్బారావు, స్పోర్ట్స్, గేమ్స్ కార్యదర్శి పురుషోత్తం, సాంస్కృతిక కార్యదర్శి ఎం. జయచంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ద్రావిడ విశ్వవిద్యాలయంలో డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం



కుప్పం, ఫిబ్రవరి 14, మనం న్యూస్: ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో డ్రగ్స్ రహిత దిశగా ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మారక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలు వాటి నివారణ గురించి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వర్శిటీ మెయిన్ గేటు నుండి రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డితో పాటు విద్యార్థినీ విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది ర్యాలీగా శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు ఆడిటోరియంలో అగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సిగరెట్లు, మందు వంటివి ఫ్యాషన్ కోసం అలవాటు చేసుకోకూడదని అన్నారు. ఒక్కసారి అటవాటు చేసుకుంటే వాటికి బానిసకు గురై తీవ్ర దుష్పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. మనిషి ఆరోగ్యానికి తన సంపాదనలో 25 శాతం ఖర్చు పెడతారని అదే ప్రభుత్వాలు వాటిని బ్యాన్ చేస్తే ఇంకా మేలు చేసినట్లవుతుందన్నారు. సిగరెట్లు, మందుతో పాటు సెల్ ఫోన్లు ఎక్కువగా వాడకం కూడా ప్రమాదమే అని హెచ్చరించారు. ప్రస్తుత సమాజంలో చిన్న పిల్లలు అన్నం తినాలాన్న, పాలు తాగాలన్నా మొబైల్ ఫోన్లు ఇస్తేనే తినే పరిస్థితి దాపురించిందన్నారు. ప్రస్తుత మొబైల్ ఫోన్లో పబ్జీ వంటి అనేక గేమ్ల వలన విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకున్నారని అన్నారు. నేటి విద్యార్థినీ విద్యార్థులే రేపటి గృహిణులు, గృహస్తులు కాబట్టి భావి భారత పౌరులను చక్కటి వాళ్లుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీపై ఉన్నందున సెల్ఫోన్లకు దూరంగా పిల్లలను పెంచాలన్నారు. డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య వి.లోకనాథం మాట్లాడుతూ డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్గా మార్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా మన మందరం ఒక చేయి వేసి మన చుట్టుపక్కల ఉన్న వారికి డ్రగ్స్ వలన కలిగే నష్టాలు, వ్యాధులు, తీవ్ర పరిణామాలను గురించి అవగాహన కల్పించాల న్నారు. ఈ మధ్యనే గుంటూరులోని తాడేపల్లెలో కొందరు గంజాయి సేవించి మత్తుకు బానిసై సమాజంలోని అంధ బాలికని చూడకుండా మత్తులో మానభంగానికి పాల్పడ్డారని.. ఈ మారకద్రవ్యాల మత్తులో ఏవైనా చేస్తారని వీటికి ఎట్టి పరిస్థితుల్లోను తాకరాదని పిలుపునిచ్చారు.

ముఖ్య వక్తగా పాల్గొన్న ఆచార్య డి.శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ మారక ద్రవ్యాల వల్ల మనకు భౌతికంగా శరీరంలో మార్పు మానసికంగా మార్పులు తీసుకువస్తుందన్నారు. మొదట స్నేహితులతో కలిసి సరదాగా ప్రారంభించి అవి మారక ద్రవ్యాల వాడకం వరకు వెళ్తుందని హెచ్చరించారు. మారక ద్రవ్యాలు సేవించడం వలన అనేక వికృత చేష్టలకు దారితీస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నైపుణ్యాలను పెంపొందించడానికి అనేక మార్గాలను మనకు సూచిస్తురన్నారని, ఆచరణలో తెస్తున్నారని వీటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు ఏకలక్ష్యంతో విద్యనభ్యసిస్తే ఉన్నత స్థానాలను అధిరోహిస్తారన్నారు. ప్రేమ మోజులో పడి భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని అన్నారు. సిగరెట్లు, ఆల్కహాల్ జోలికి పోకపోతే చక్కటి భవిష్యత్తు ఉంటుందని.. దేశంలోనే కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయం నుండి మంచి విద్యార్థులను అందించే ఘనత మనకు దక్కేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పుల్వామా దాడి ఘటనలో 40 మంది జవాన్లు వీర మరణం చెందిన చీకటి రోజు కావడంతో వారి మృతికి రెండు నిముషాల పాటు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య యశోద, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.యం.హరికృష్ణ, డా.బి.శ్రీనివాస్, డా.శోభారాణి, డా.ఎ.కిషోర్, బి.ఎన్.కళావతి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, 500 మందికిపైగా విద్యార్థినీ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది మరియు పి ఆర్ఓ డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పాల్గొన్నారు

## బ్యాంకులు అందించే రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



● రైతులు సాగు చేసే పంటల వ్యయానికి తగ్గట్టుగా బ్యాంకుల రుణ సౌకర్యం
● రైతుల సంక్షేమానికి బ్యాంకుల ద్వారా పంట రుణాలు
● డీసీసీ బ్యాంకు సీఈవో రాజేంద్ర కుమార్



రాయచోటి, ఫిబ్రవరి 14, మనం న్యూస్: జిల్లాలోని రైతులందరూ బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా బ్యాంకు మేనేజర్లు రైతులకు సహకరించాలని డిసిసి బ్యాంకు సీఈవో రాజేంద్ర కుమార్ బ్యాంకర్లకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లోని స్పందన హాల్లో వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ అధ్యక్షతన జిల్లాస్థాయి టెక్నికల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి బ్యాంకు సీఈవో రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రబీ, ఖరీఫ్ సీజన్లలో రైతులు సాగుచేసే పంటల వ్యయానికి తగ్గట్టుగా బ్యాంకులు రుణ సౌకర్యం కల్పించి సహకరించాలని బ్యాంకర్లకు సూచించారు. రైతులు తీసుకున్న రుణాలను తిరిగి సకాలంలో సక్రమంగా చెల్లించాలన్నారు. ఇలా చెల్లించడం వల్ల బ్యాంకర్లు రైతులకు రుణ మంజూరులో అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లాలో రైతులు సాగు చేసే వివిధ పంటలకు సంబంధించి పంటల సాగు వ్యయానికి తగ్గట్టుగా బ్యాంకులు రుణ సౌకర్యం కల్పించాలన్నారు. రైతులు పండించే అన్ని రకాల పంటలకు మరియు ఆవులు, గొర్రెలకు కూడా రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బ్యాంకు అధికారుల సమన్వయంతో రైతులకు ఇచ్చే రుణ వ్యయ్యాన్ని నిర్ణయించడం జరిగిందని రైతులందరూ బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. రైతులు నూతన ఆధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించేందుకు వ్యవసాయ అధికారుల సహకారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిబిడి విజయవిహారి, ఎల్ డి ఎం వెంకటేశ్వర రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ బ్యాంక్ ల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## పిరికితనంతోనే లోకేష్ పాదయాత్రకు అడ్డంకులు

● సురేంద్ర కుమార్




చిత్తూరు, ఫిబ్రవరి 14, మనం న్యూస్: పిరికితనంతోనే నారా లోకేష్ యువగళం పాదయాత్రకు అడ్డంకులు, మైక్ కట్, అక్రమ కేసులను, వైసిపి ప్రభుత్వం సృష్టిస్తోందని తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి వెంకిటీల సురేంద్ర కుమార్ అన్నారు.లోకేష్ పాదయాత్రను చూసి ముఖ్యమంత్రి ఎందుకు భయపడుతున్నారు. ప్రజా సమస్యలు, ప్రజల కష్టాలు తెలుసు కోవడానికి, రాష్ట్ర భవిషత్తు కోసమే లోకేష్ పాదయాత్ర.తన పాదయాత్రలో ప్రభుత్వ వైఫల్యం, నిర్వాహకాన్ని, అరాచకాలను ఎండగడుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది. రైతుల సమస్యలు పేరుకు పోయాయి. యువతకు ఉద్యోగాలు,ఉపాధి లేకుండా పోయింది. మహిళలకు రక్షణ, భద్రత కరువయింది. ఒక చేత్తో అకౌంటులలో డబ్బులు వేస్తున్నాము అంటూ మరో చేత్తో నాలుగు రెట్లు పన్నుల ల రూపంలో లాగేసుకుంటున్నారన్నారు. ప్రజాధనాన్ని దోచుకుని దాచుకోవడం తప్ప ఎక్కడ అభివృద్ధి లేదు ప్రజా సమస్యలుకు పరిష్కారం లేదు.ఇసుక,మద్యం, మట్టి, గంజాయి, ఎర్రచందనం, గ్రానైట్ తదితర అక్రమ రవాణా రూపం లో దోచుకుంటున్నారు అని సురేంద్ర కుమార్ అన్నారు. ప్రభుత్వ భూములను కొల్లగొడుతున్నారు.ఇవ్వన్ని నిలదీస్తాడనే లోకేష్ పాదయాత్రకు అడ్డంకులు సృష్టిస్తూ మైక్ లాకొంటున్నారు,కేసులు పెడుతున్నారు.యువగళం పాదయాత్రలో మైక్ లు కట్ చేయడం,సభలు జరగకుండా చేయడం తగదు.ఇటువంటి దుష్ట పాలన ఎక్కడా చూడలేదు.. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు జగన్ పాదయాత్ర చేయలేదా.. మీ లాగా అప్పుడు ఆటంకాలు కల్పించారా ? రాహుల్ గాంధీ ,రేవంత్ రెడ్డి, మీ చెల్లి షర్మిల పాదయాత్ర చెయ్యడం లేదా. అక్కడ మీలా ఇబ్బందులు, ఆటంకాలు కలిగిస్తున్నారా.లోకేష్ పాదయాత్ర కు వస్తున్న ప్రజా స్పందన చూసి ముఖ్యమంత్రి కి వణుకు పుట్టి ఇన్ని అడ్డంకులు సృష్టిస్తున్నారు .ఎన్ని ఆటంకాలు జరిపినా లోకేష్ పాదయాత్ర ఆపడం, ఆగడం జరగదన్నారు.మైక్ లేకపోయినా తన గళం వినిపించకుండా పోదు . ఉదయించే సూర్యుడికి అరచేతిని అడ్డంగా పెట్టడం, మీరు పాదయాత్ర ను ఆపడం ఒక్కటే.ప్రజా సమస్యల కోసం ఎక్కడికి అయినా, ఎందుకైనా వెళ్ళడానికి లోకేష్ సిద్ధం అని ఆయన అన్నారు.

## నారాలోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రలో పాల్గొన్న బత్యాల

రాజంపేట, ఫిబ్రవరి 14, మనం న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 19వ రోజు సత్యవేడు, నగిరి నియోజకవర్గాల మీదుగా నారాయణవనం నుండి పిచ్చాటూరు వరకు జరిగిన పాదయాత్రలో లోకేష్తో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రాజంపేట నియోజకవర్గంలోని పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## నరసింహారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన పవిత్ర రెడ్డి



తొట్టంబేడు, ఫిబ్రవరి 14, మనం న్యూస్: మండలంలోని కొత్తకండ్రిగ గ్రామం నందు వైఎస్ఆర్సీపీ నాయకుడు నరసింహా రెడ్డి సతీమణి పద్మమ్మ అనారోగ్యంగా ఉన్న విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని మంగళవారం నాడు తొట్టంబేడు మండల ఇంఛార్జి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె పవిత్ర రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి,వైస్ ఎంపిపి గెరటరెడ్డి, నరసింహారెడ్డి, రమణ రెడ్డి, సుబ్రమణ్యం రెడ్డి, వీరాస్వామిరెడ్డి, దొర బాబు, నరసింహ నాయుడు, వెంకట్ రాఘవ్ రెడ్డి, భక్తవత్సలం, సబ్బరయులు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో వైసీపీ వికృత పాలన చేస్తుంది



సిద్ధవటం, ఫిబ్రవరి 14, మనం న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సిద్ధవటం మండలం ఒంటిమిట్ట మండలాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు మరియు బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి వికృత పాలన చేస్తుందని రాష్ట్రంలో ఇసుకను మట్టిని మధ్యాన్ని ప్రవర్త స్థలాలను విచ్చలవిడిగా దోచుకు తింటున్నారని ధరల ఆకాశాన్ని అంటే అని శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పిస్తానని ఖాళీ గా ఉన్న లక్షలాది ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి బాట తప్పి నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టారని అలాగే రైతులకు పంట గిట్టుబాటు ధర కల్పించడంలో గాని అలాగే వారికి ఎంతో కాలంగా డ్రిప్ ఇరిగేషన్ పై సబ్సిడీ ఇంతవరకు అందించకపోవడం మొన్న వచ్చిన వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు సకాలంలో పంట నష్టపరిహారం చెల్లించకపోవడం రోడ్లు ఎక్కడ చూసినా గుంతలమయం ఇలా అద్వానంగా పరిపాలన సాగిస్తున్నారని ప్రభుత్వ ఉద్యోగులకు జీతం ఎప్పుడు వస్తుందో వారికే తెలియడం లేదని రాష్ట్ర ఆర్థికంగా పూర్తిగా దివాలా తీసింది అని అన్నారు ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల అధ్యక్షులు అమర్నాథ్ శర్మ ఒంటిమిట్ట మండల అధ్యక్షులు బాలరాజు శివరాజు మండల ప్రధాన కార్యదర్శులు బాలాజీ కొండయ్య రమణ గురూజీ వర్మ మార్కండేయులు ఆనందమోహన్ ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ బిజెపి నాయకులు జీకే నాగరాజు తోట నగేష్ పాల్గొన్నారు.

## 24 గంటల్లో మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు

గాలివీడు, ఫిబ్రవరి 14, మనం న్యూస్: మిస్సింగ్ కేసులో భాగంగా 24 గంటల్లో కేసును ఛేదించి యువతిని తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్సై వెంకట శివ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు మండలంలోని గోరాన్ చెరువు గ్రామానికి చెందిన కొమ్మది పల్లవి సోమవారం ఇంటి నుంచి తల్లిదండ్రులకు చెప్పకుండా వెళ్ళిపోయింది.యువతి పల్లవి గోరాన్ చెరువు గ్రామంలోని పెద్దపల్లిలో గల స్కూల్ నందు ఎనిమిదో తరగతి చదువుతున్న ఈమెకు చదువుపై ఇష్టం లేక పోవడంతో తల్లిదండ్రులు బలవంతం మీద స్కూలుకు పంపిస్తున్నారని ఇంటి నుంచి వెళ్లిపోయిందన్నారు. ఇదే విషయంపై తల్లిదండ్రులు పిర్యాదు మేరకు గాలివీడు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి 24 గంటలలో చేదించి వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు పోలీసులు స్పష్టం చేశారు.

## మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలించిన ఎంపీ భరత్



రాజమండ్రి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): రాజమండ్రి నగర ప్రజల చిరకాల కోరిక మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ పరిశీలించారు. వంతెన నిర్మాణ పనులు చేపట్టిన సృష్టి కాంట్రాక్టు ప్రైవేటు లిమిటెడ్ డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ సురేష్ గౌడ్ తో ఎంపీ భరత్ మాట్లాడుతూ పనుల్లో నాణ్యత ఉండాలన్నారు. జాప్యం చేయకుండా శరవేగంగా పనులు నిర్వహించాలని, నిర్ణీత సమయానికి పనులు పూర్తి చేయాలని ఎంపీ భరత్ కోరారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు సాగుతున్నదీ లేనిదీ ఈ సందర్భంగా ఎంపీ భరత్ పరిశీలించారు. ఎంపీ భరత్ వెంట పార్టీ నగర శాఖ అధ్యక్షుడు అడపా శ్రీహరి, పాలిక శ్రీను, గుర్రం గౌతమ్, మార్గాని చంటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా అమరవీరులకు అంకితభావంతో రక్తదాన శిబిరం ఏర్పాటుచేసిన హెల్పింగ్ మైండ్స్ బృందం




మదనపల్లి, ఫిబ్రవరి 14, మనం న్యూస్: ఫిబ్రవరి 14 వ తేదీ 2019 సంవత్సరంలో జరిగిన విషాదకర ఘటన యావత్ భారతదేశాన్ని శోకసంద్రంలో నింపిందని, పుల్వామా ఘటనలో అమరులైన భారత జవాన్లకు అంకితభావంతో మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో హెల్పింగ్ మైండ్స్ బృందం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానాన్ని చేశారు. పుల్వామా ఘటనలో ప్రాణాలు అర్పించిన ప్రతి ఒక్క వీరుడికి జోహార్లు తెలిపారు. ఎంతోమంది గర్భిణీ స్త్రీలకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి హెల్పింగ్ మైండ్స్ సభ్యుల దానం చేసిన రక్తం ఉపయోగపడితే చాలని పేర్కొన్న హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్.రక్తనిధి కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా.అమరావతి మాట్లాడుతూ రక్త అవసరాలు ప్రతి రోజు పెరుగుతున్నాయి అని,18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో సంస్థ సభ్యులు షాబాన, పవన్,సునీల్,రమేష్,షాహిద్,ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు సిరుగుప్ప ఎమ్మెల్యే భూమి పూజ



బళ్లారి, ఫిబ్రవరి 14, మనం ప్రతినిధి: జిల్లా పరిధిలోని సిరుగుప్ప పట్టణంలో బసవేశ్వర సర్కిల్ నుండి, విశ్వ జ్యోతి స్కూల్ దాకా 2 కోట్ల రూపాయల వ్యయంతోనిర్మించే సీసీ రోడ్డు పనులకు, సిరిగుప్ప నియోజకవర్గం ఎమ్మెల్యే ఎమ్మెస్, సోమలింగప్ప భూమి పూజలు నిర్వహించి, మాట్లాడారు. తమది డబల్ ఇంజన్ సర్కార్ అని, అభివృద్ధి పనులుశరవేగంలోదేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయన్నారు. ప్రజలకుఅవసరమయ్యే మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలురియల్ కొట్లాది రూపాయలను వినియోగిస్తుందన్నారు. వీటితోపాటు పేద ప్రజలకు అవసరమయ్యే సంక్షేమ పథకాలను తమ బిజెపి ప్రభుత్వం అమలు.చేస్తూనే ఉందన్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు ఆర్ బసవరాజప్ప, కృష్ణంరాజు, మహమ్మద్ నౌషాద్ అలీ, కోటిరెడ్డి, విద్యాసంస్థల అధ్యక్షుడు ఆర్ బస లింగప్ప లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## అమరవీరులకు కొవ్వొత్తులతో నివాళులు



కుక్కునూరు, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): పుల్వామా దాడిలో అసువులు బాసిన వీర సైనికుల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి వీర మరణాన్ని స్మరించుకుంటూ కుక్కునూరు ప్రధాన కూడలి నందు మంగళవారం నాడు మాజీ సైనికుల ఆధ్వర్యంలో కుక్కునూరు యువత ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కుక్కునూరు బాపిరాజు, ములిశెట్టి నరేష్, కరేటి అప్పారావు, మంత్రి గోపాల కృష్ణ, ములిశెట్టి యుగంధర్, పిచ్చుక రాజు, నిరంజన్, నాగరాజు గంధం, జక్కుల రామకృష్ణ, లక్ష్మణ్ణ స్వామి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సంస్థల మధ్య ఆర్థిక విభేదాలు




గాంధీనగర్, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): నగరంలోని ఇంద్రప్రస్థ హోటల్ నందు హోటల్ డాక్టర్ బి.ఎస్.రావు గ్రూప్ సంస్థ సమావేశం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఎస్.రావు మీడియాతో మాట్లాడుతూ లింగమనేని రమేష్ గ్రూపు వారు 900 కోట్లు కొట్ర మరియు మోసపూరిత విధానాలు తో మమ్మల్ని మోసం చేశారని దీనిపై సుప్రీంకోర్టులో కేసు వేశామని తెలిపారు.డాక్టర్ బి ఎస్ ఆర్ రావు గ్రూపు వారు తమ విద్యాసంస్థ లను విస్తృత చేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న లింగమనేని రమేష్ గ్రూపు మమ్మల్ని సంప్రదించి మా విద్యాసంస్థలకు సంబంధించిన భూములు , భవనాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి 2013 సంవత్సరంలో ఎం ఓ యు లను కుదిర్చుకుందా మని తెలిపారు.అప్పటినుండి లింగమనేని రమేష్ గ్రూపు వారు మాకు 2015, 2016 సంవత్సరా లలో మాకు ఇవ్వాల్సిన వడ్డీతో కలిపి నగదు చెల్లిస్తామని లింగమనేని గ్రూపు నమ్మించి అగ్రిమెంట్ రాసి ఇచ్చి మోసం చేశారని తెలిపారు.ఈ విషయంపై లింగమనేని రమేష్ గ్రూప్ పై హైదరాబాదు నాంపల్లి మెట్రోపాలిటన్ సెషన్స్ కోర్టు నందు ఎఫ్ఎఆర్ నమో చేయించామని తెలిపారు.ఈ విషయంపై లింగంమనేని రమేష్ గ్రూప్స్ వారికి నాంపల్లి మెట్రోపాలిటన్ స్టేషన్ కోర్ట్ చెక్కులకు సంబంధించిన 20 శాతం ఇంట్రం కాంపిసేషన్ ఇంటీరీం కాంపెన్సేషన్ చెల్లించమని ఆదేశించారని తెలిపారు.కానీ ఈ విషయంపై లింగమనేని రమేష్ గ్రూపు వారు హైకోర్టుని, సుప్రీంకోర్టుని అప్పిలికి వెళ్లగా సదరు హైకోర్టు, సుప్రీంకోర్టు, లు కూడా ఆపిల్ను తోసిపిచ్చిందని మెట్రోపాలిటీ మెజిస్టిక్ కోర్టు ఇచ్చిన ఆదేశాలు కచ్చితంగా నెరవేర్చాలని లింగమనేని రమేష్ గ్రూప్ కి ఆదేశించారు.కానీ లింగమనేని రమేష్ గ్రూపు బిఎస్ రావు గ్రూప్ కి ఇప్పటివరకు కూడా ఒక రూపాయి కూడా చెల్లించలేదని తెలిపారు.కోర్టు ధిక్కరణ కింద లింగమనేని రమేష్ గ్రూప్ కి నోటీస్, నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ చెన్నై కోర్టు ఇచ్చిందని .ఈ కేసు చెన్నై కోర్టు లో పెండింగ్లో ఉందని తెలిపారు.ఈ విధంగా లింగమనేని రమేష్ గ్రూపు ప్రతి విషయంలో మోసం చేస్తే కోర్టు ధిక్కరణ చేస్తూ ప్రవర్తిస్తుందని బిఎస్సార్రావు గ్రూపు చైర్మన్ డి.ఎస్.రావు తెలిపారు.

## అన్ని మౌలిక సదుపాయాలతో

# టిడ్కో ఇళ్ళను సిద్ధం చేయాలి

ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట, ఫిబ్రవరి 14, మనం న్యూస్: జగ్గయ్యపేట పురపాలక సంఘం పరిధిలో టిట్కో గృహాలను లబ్ధిదారులకు అందించేందుకు చర్య లు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ విప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామి నేని ఉదయభాను తెలిపారు. మంగళవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయంలో లీడ్ బ్యాంక్ అధ్యక్షతన టిట్కో గృహాలపై పట్టణంలోని అన్ని బ్యాంక్ అధికారు లతో ఎన్టీఆర్ జిల్లా టిట్కో ప్రాజెక్ట్ ఆఫీసర్ చిన్నోడు లీడ్ బ్యాంక్ మేనేజర్ కోటేశ్వరరావు లతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సామినేని మాట్లాడుతూ పట్టణంలో మొత్తం 31 68 టి ట్కో గృహాలు నిర్మాణంలో ఉన్నాయని వాటిలో 300 చదరపు అడుగుల గృహాలు 1536 అని అవి లబ్ధిదారులకు ఉచితం గా ఇస్తున్నట్లు తెలిపారు 365 చదరపు అడుగుల గృహాలు 720 మరియు 430 చదరపు అడుగుల గృహాలు 912 ఉన్నాయని అన్నారు. దీనిలో 288 మందికి బ్యాంకర్ల నుండి రుణాలు మంజూరు అయినట్టు తెలిపారు ఇంకా 1344 మందికి బ్యాంకర్లు లోను మంజూరు చేయాల్సి ఉందని అన్నారు. మొత్తం 40 కోట్లు బ్యాంకర్ల నుంచి రుణాలు మంజూరు కావలసి ఉండగా ఎనిమిది కోట్ల మాత్రమే ఇప్పటివరకు మంజూరు అయిం దని అధికారులు తెలిపారని అన్నారు. మిగిలిన లబ్ధిదారులకు రుణాలను త్వరలోనే మంజూరు చేయాలని ఆయన బ్యాంక్ అధికారులు కోరారు. మార్చి 31 నాటికి లబ్ధిదారులకు బ్యాంకులు రుణాలు మంజూరు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. టి ట్కో గృహ సముదాయాల్లో ఇళ్లతో పాటు మౌలిక సదుపాయాలైన నీటి సరఫరా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రోడ్లు గ్రీనరీ ఎలక్ట్రిఫికేషన్ మురుగు కాల్వల ఏర్పాట్లు చేస్తూ చక్కని పర్యావరణంతో ఇళ్లను అందజేసేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర వైస్ చైర్మన్ లు తుమ్మల ప్రభాకర్ హాఫీ జున్నీసా పట్టణ పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్ మెప్మా పిడి విజయలక్ష్మి బ్యాంకర్లు మెప్మా సిబ్బంది మున్సిపల్ కమిషనర్ వివి శివ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# కల్పవృక్ష వాహనంపై శ్రీనివాసుడి దర్శనం

చంద్రగిరి, ఫిబ్రవరి 14, మనం న్యూస్: చంద్రగిరి మండలంలోని శ్రీనివాసమంగపురంలో పూజలు అందుకుంటున్న శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవా ల్లో నాలుగో రోజైన మంగళవారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు శ్రీ రాజగోపాలస్వామివారి అలంకా రంలో చంద్రకోలు, దండం ధరించి కల్పవృక్ష వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం 8 నుండి 9 గంటల వరకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాలు, కేరళ వాయిద్యాల నడుమ స్వామివారి వాహన సేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడు గు దండాలు వాడైన అలుమేలు మంగపతికి కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

**కల్పవృక్ష వాహనం – ఐహిక ఫల ప్రాప్తి**

క్షీరసాగరమథనంలో ఎన్నో అమూల్యమైనవి ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి. ఈ చెట్టు నీడన చేరిన వారికి ఆకలిదప్పికలుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. అలాకాక కల్పవృక్షం కోరుకున్న ఫలాలన్నింటినీ ప్రసాదిస్తుంది.ఇటువంటి కల్ప వృక్ష వాహనాన్ని బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు ఉదయం కళ్యాణ వెంకన్న అధిరోహించి తిరుమాడ వీధులలో భక్తులకు తనివితీరా దర్శనమిచ్చారు.

**వైభవంగా స్నపన తిరుమంజనం**

కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలోని కల్యాణ మండపంలో శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకన్నకు మంగళవారం స్నపన తిరుమంజనం శాస్త్రోక్తం గా నిర్వహించారు. ఉదయం 10.30 నుండి మ ధ్యాహ్నం 12 గంటల వరకు ప్రధాన కంకణభ ట్టర్ బాలాజి రంగాచార్యులు ఆధ్వర్యంలో ఈ విశేష ఉత్సవం నిర్వహించారు. ఇందులో ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, నవకలశాభిషేకం, రాజోపచారం నిర్వహించారు. అనంతరం ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం చేపట్టారు. అర్ఘ్యపాద్య నివేదనలో భాగంగా పాలు, పెరుగు,తేనె, కొబ్బరినీళ్ల, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. ఈ సందర్భంగా తైత్తరీయ ఉపనిషత్తు, పురుషసూ క్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, పంచశాంతి మంత్రములు, దివ్యప్రభంధములోని అభిషేక సమయంలో అనుసంధానము చేసే పాశురాలను అర్చకులు పఠించారు. ఈ వేడుకలో ఒకో క్రతువులో ఒక మాల వంతున రోజా ,సంపంగి తదితర ఏడు రకాల మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు.

**వైభవంగా ఊంజల సేవ**

కాగా సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఊంజల సేవ వైభవంగా జరిపారు. ఉభయ దేవేర్లతో కలిపి స్వామివారిని ఊయలలో ఉంచి పూజలు నిర్వహించారు. సర్వభూపాల వాహనంపై భక్తులకు కటాక్షంరాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు సర్వభూపాల వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చా రు. రాజుల అందరికీ రాజు తానే నని స్వామివా రి అభిమతం. ప్రపంచాన్ని మొత్తం పాలించే రాజు తానేనని భక్త లోకానికి తెలియ చెప్పటమే సర్వభూపాల వాహనం యొక్క ఉద్దేశం . సర్వ భూపాల వాహన సేవను తిలకిస్తే జీవులలోని అహంకారం తొలిగిపోయి, శాశ్వత ఫలితం సిద్ధిస్తుంది అని పురాణాలు చెబుతున్నాయి. కోలాటాలు చెక్కల భజనల బృందాలు లయబద్ధంగా స్వామివారి మహత్యాన్ని కీర్తిస్తూ పాటలు పాడుతూ అలరించారు చిన్న పిల్లలు ప్రదర్శించిన కోలాటం ముత్యాలు అందర్నీ ఆకర్షించాయి. వాహనం ముందు వృషభరాశులు గజరాజులు అశ్వాలు సాగుతుండగా స్వామి వారు మందహాస ధరహాస ముతో భక్తులను కటాక్షిస్తూ తిరుమాడ వీధులలో విహరించారు. భక్తులు అడుగడుగునా స్వామి వారికి కర్పూర హారతులు ఇచ్చి, తమ శక్తి కొలది కానుకలను సమర్పించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గురుమూర్తి, సూపరిం టెండెంట్ చెంగల్రా యులు, కంకణభట్టార్ బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## నిడగల్లు శ్రీ లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు



అమరాపురం, ఫిబ్రవరి 14, మనం న్యూస్: ప్రసిద్ధి గాంచిన ఐతిహాసిక క్షేత్రమైన నిడగల్లు శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారికి మాఘమాసం మంగళ వారం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు హరిస్వామి తెలిపారు. ఉదయం వివిధ అభిషేకములు జరిపి ంచి, ప్రత్యేక అలంకరణచేసి మహా మంగళ హారతి,తీర్థ ప్రసాద విని యోగం గావించారు.స్వామి దర్శనం కోసంవచ్చిన భక్తులకు అన్న దాసోహం చేపట్టారు. వదనకల్లు రవి శాస్త్రి,సుదీప్ శాస్త్రి,పావగడ, మడకశిర,చళ్ళకెర తదితర ప్రాంతాలనుంచి భక్తులు పాల్గొన్నారు.

## సార్ సమాచార హక్కు చట్టం బోర్డులో పేర్లు మార్చండి





ఓబులదేవరచెరువు, ఫిబ్రవరి 14, మనం న్యూస్: మండలంలో అధికారులు మారిన సమాచార హక్కు చట్టం లో బోర్డులో పేర్లు మాత్రం మారలేదు మండల మేజిస్ట్రేట్ అయిన తహసిల్దార్ కార్యాలయం లోని పేర్లు మార్చకపోతే ఇంకా కింది స్థాయి కార్యాలయాల్లో ఎవరు పేర్లు మారుస్తారని ప్రజల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి, మండల కేంద్రం లోని తాసిల్దార్ కార్యాలయంలో గతంలో పనిచేసిన అధికారుల పేర్లు దర్శనమిస్తున్నాయి దీంతో ఏదైనా సమాచార నిమిత్తం ప్రజలు కార్యాలయానికి వస్తే అధికారులు ఉన్నారా అంటూ ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు, అలాగే మండల సచివాలయ వ్యవస్థలోని సచివాలయం 1,2 కార్యాలయాలు రెండు ఒకే చోట ఏర్పాటు చేయడం ఇక్కడ అధికారులు మారిన పాత అధికారుల పేర్లు దర్శనమిస్తుండడం కొంతమంది వచ్చి తెలియక తికమక పడుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి సమాచార హక్కు చట్టంలోని బోర్డులో పేర్లు మార్చండి సార్ అంటూ మండల ప్రజలు కోరుతున్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లపై పరిశీలనలో రెవెన్యూ, పోలీస్ అధికారులు



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 14 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లెజిస్లేటివ్ కౌన్సిల్(ఎం ఎల్ సి ) కు జరగబోవు ఎన్నికలకు గాను ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనిలో భాగంగా మార్చి 13 2023 నా సోమవారం జరగబోవు ఎన్నికలను సాఫీగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు గొడవలు కాకుండా ఉండేందుకుగాను జీకే వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ అయిన జి అశోక్ కుమార్ గ, ఎస్ ఐ కే అప్పలసూరి, జీకే వీధి తహశీల్దార్ రాజ్ కుమార్ మరియు సిబ్బంది ఎం ఎల్ సి ఎన్నికలు జరగ బోవు స్థలమైన జి కే వీధి ప్రభుత్వగిరిజనబాలికల ఆశ్రమోన్నతపాఠశాల ను సందర్శించి పోలింగ్ కేంద్రం పెట్టుటకు అనువైన ప్రదేశాన్ని మరియు దానికి రక్షణ ఏర్పాట్ల గురించి పరిశీలించారు.

## క్లాసికల్ స్వైన్ ఫ్లూ వ్యాధి నిరోధక టీకాలు




కాట్రేనికోన, ఫిబ్రవరి 14, మనం న్యూస్: మండల పరిధిలోని నడవపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 70 పందులుకు క్లాసికల్ స్వైన్ ఫ్లూ వ్యాధినిరోధక టీకాల ను కాట్రేనికొన మండలపశువైద్యధికారి డాక్టర్ ఆకుల రమేశ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పెంపకం దారుల వద్దకు వెళ్లి వేయడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ మండలం లో 200 వరకూ టీ కాల డోసులు ఈ వారం రోజుల్లో వేస్తామని, అదనంగా టీ కాల అవసరం ఉన్నా వాటికీ కూడా తీసుకువస్తామని అన్నారు. పందుల పెంపకం దారులు అందరూ ఈ టీకా లను తప్పనిసరిగా వే యించాలని అయన తెలిపారు ఈ కార్యక్రమంలో నడవపల్లి పశు వైద్య సహాయకులు గొలకోటి గాంధీ పాల్గొన్నారు.

## గతంలో కరోనా నేడు కరుణతో ఇబ్బందులు...

**- వీధి విస్తరణలో ఇబ్బందులు. పెడుతున్నారు..**

**-టిడిపి పట్టణ అధ్యక్షులు - చినబాబు**



తిరుపతి ప్రెస్ క్లబ్, ఫిబ్రవరి 14, మనం న్యూస్: గత మూడు సంవత్సరాలు కరోనా ఇబ్బంది పెడితే.. ఇప్పుడు నగరంలో స్థానిక ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి (రోడ్ల విస్తీర్ణంలో) భాగంగా నగర ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని.గతంలో కరోనా నేడు కరుణ తో ఇబ్బందులు. తెలుగుదేశం పార్టీ తిరుపతి పట్టణ అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ (చినబాబు) ఆరోపణలు చేశారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో మంగళవారం టిడిపి అధికార ప్రతినిధులు సత్తు మధుసూదన్ యాదవ్ , ప్రకాష్ , మున్నాస్ , చిన్న రాయల్ , పెంచలయ్య , నరసింహ తదితరులతో కలిసి చినబాబు మాట్లాడుతూ.. వైకాపా పగ , ద్వేషాలతో వైసీపీకి ఓట్లు వేయని ఏరియాలలో నివసించే ప్రజలను ఇబ్బంది పెట్టాలని... రోడ్ల విస్తీర్ణంలో భాగంగా గంగమ్మ గుడి టు గాంధీ బొమ్మ (ఈస్ట్ పోలీస్ స్టేషన్) రోడ్డు ను తెరపైకి తీసుకువచ్చి... ఆ ప్రాంతంలోని టిడిపి పక్షంలో ఉండే ప్రజల ఇళ్లను పడగొట్టే పనిలో ఉన్నారని దుయ్యబట్టారు.. నిజానికి తిలక్ రోడ్డు , శ్రీదేవి కాంప్లెక్స్ పెట్రోల్ బంక్ (టీటీడీ స్థలం) నుండి రోడ్డు వేస్తే ఎవ్వరు నష్టపోకుండా.. డీకేటి ఒకే ఇల్లు తో రోడ్డు ఏర్పడుతుందని.. ఈ లాజిక్కు వైకాపా ఎందుకు మిస్ అయిందని ప్రశ్నించారు.. త్వరితగతిన ప్రజలను ఇబ్బంది పెట్టకుండా రోడ్లను , డ్రైనేజీలను త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు... అలాగే తమ నేత నారా లోకేష్ పాదయాత్ర పై శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధు విమర్శించడం... పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు... పాదయాత్రలో తమ లోకేష్ (తోడవాపు) చూడాలనుకుంటే ఈనెల 17 , 18 మహాశివరాత్రి రోజులలో కాళహస్తి పాద యాత్రలో భాగంగా తమ లోకేష్ పర్యటిస్తారని.. ఈశ్వరుని దర్శనం కన్నా , లోకేష్ దర్శనం చేసుకోవాలంటే వచ్చి దర్శించుకోవచ్చునని వ్యం గ్యాస్త్రాలు విసిరారు... జగన్ కుటుంబం కడప , పులివెందులలో మాత్రమే పులులని .... తమ చంద్రబాబు నాయుడు చంద్రగిరి ప్రాంతంలో పుట్టి ఏడు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధిస్తున్నారని వైకాపాను ఎద్దేవా చేశారు.. ఇకనైనా కాళహస్తి ఎమ్మెల్యే నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.. ఎందరో పాదయాత్రలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నుంచి రాహుల్ గాంధీ అలాగే వైయస్సార్, జగన్, షర్మిల చేశారని.. వారిలాగే లోకేష్ కూడా ప్రజలలోమమేకమైపాదయాత్రచేస్తుంటే విమర్శించడం తగదని హెచ్చరించారు..

## కురబలకోట వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ గా అమానుల్లా




కురబలకోట, ఫిబ్రవరి 14, మనం న్యూస్ : కురబలకోట మండల వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ గా అమానుల్లానియమితుల య్యా రు. ఈ మేరకు పార్టీ అధినా యకత్వం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా అమానుల్లా మా ట్లాడుతూ తనపై నమ్మక ంతో సోషల్ మీడియా మండల కన్వీన రుగా నియమించిన ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డికి సోషల్ వైసిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి సోషల్ మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి, వారికి మరింత చేరువ చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యే నాయకత్వంలో ప్రజా ప్రతినిధులు, నాయకుల ఆధ్వర్యంలో మండలం లో పార్టీ పటిష్టతకు పాటు పడతానన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి అఖండ విజయానికి శాయశక్తుల కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# శ్రీసిటీలో 'సైబర్ క్రైమ్-సైబర్ సెక్యూరిటీ'పై అవగాహన

శ్రీసిటీ, ఫిబ్రవరి 14, మనం న్యూస్: శ్రీసిటీలో సైబర్ క్రైమ్ సైబర్ సెక్యూరిటీ'పై అవగాహన సదస్సుసైబర్ నేరాల నియంత్రణ వారోత్సవాలలో (ఫిబ్రవరి 7 నుండి 15 వరకు) భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీసిటీలో 'సైబర్ క్రైమ్ సైబర్ సెక్యూరిటీ'పై అవగాహన సదస్సు జరిగింది. హైదరాబాద్లోని సైబర్ పీస్ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ నరసింహారావు 'సైబర్ క్రైమ్ అండ్ సైబర్ సెక్యూరిటీ' అనే అంశంపై వివరించారు.కార్యక్రమానికి విచ్చేసిన తిరుపతి అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (క్రైమ్) బిహెచ్ విమల కుమారి, సైబర్ పీస్ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ నరసింహారావు, ఇతర సీనియర్ పోలీసు అధికారులకు స్వాగతం పలికిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, అవగాహన సదస్సు నిర్వహణకు శ్రీసిటీని ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, పారిశ్రామిక వర్గాల జ్ఞానాన్ని పెంచే ట్రెండింగ్ టెక్నాలజీ వర్క్షాప్ను శ్రీసిటీలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. సైబర్ సెక్యూరిటీ పటిష్టంగా లేకుంటే జరిగే నష్టాలను అర్థం చేసుకోవడంతో పాటు రక్షణ వ్యవస్థ కోసం చేపట్టాల్సిన నియంత్రణ చర్యల గురించి వివరంగా తెలుసుకోవాలని పరిశ్రమ ప్రతినిధులను కోరారు. ఏఎస్పీ విమలకుమారి సదస్సు ముఖ్య ఉద్దేశ్యాలను వివరిస్తూ, రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు తిరుపతి పోలీసు సూపరింటెండెంట్ పి.పరమేశ్వర రెడ్డి సైబర్ క్రైమ్ నివారణ వారోత్సవాలకు ప్రత్యేక చొరవ తీసుకుని, జిల్లాలో విద్యార్థులు, మహిళలు, ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలోని అత్యాధునిక సైబర్ ల్యాబ్ ద్వారా పోలీసు శాఖ అనేక సైబర్ నేరాలను ఛేదించడంతో పాటు సైబర్ మోసాలపై అవగాహన కల్పించడంలోను కీలకపాత్ర పోషిస్తోందని అన్నారు. ఇందులో భాగంగా పారిశ్రామిక వర్గాల ప్రయోజనాల కోసం జిల్లాలో ప్రత్యేకంగా శ్రీసిటీలో పరస్పర చర్చా సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం ఫిషింగ్ దాడుల నుంచి ఎలా తప్పించుకోవాలి, పని ప్రదేశాలు మరియు ఇంటి వద్ద ఇంటర్నెట్ను ఎలా సురక్షితంగా ఉపయోగించాలి వంటి ప్రాథమిక సైబర్ సెక్యూరిటీ అంశాలపై అవగాహనను పెంచుతుందని ఆమె పేర్కొన్నారు.నరసింహారావు తన ప్రసంగంలో సైబర్ బెదిరింపులు, ఇతర ఆర్థిక సంబంధిత మోసాల గురించి చెప్పడంతో పాటు వాటి నుండి ఎలా రక్షించుకోవాలో వివరించారు. సైబర్ సెక్యూరిటీ యొక్క ప్రాముఖ్యతను తెలియచేస్తూ, ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించాడు. ప్రజలు తెలివైన, సురక్షితమైన పద్ధతులను అలవర్చుకోవాలని సూచించారు. ఐడెంటిటీ చోరీ, బలమైన పాస్వర్డ్ ఏర్పాటు, ఫిషింగ్, విషింగ్, స్మిషింగ్, నిజమైన వెబ్సైట్ పేర్లు గుర్తించడం, మాల్వేర్ దాడులు మొదలైన వాటి గురించి వివరించారు. ఇంటర్నెట్ సంబంధిత కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రత్యేక చిట్కాలను సూచించారు. ఆయా వెబ్సైట్ ప్రామాణికతను ధృవీకరించడం చాలా ముఖ్యమని హెచ్చరించాడు. సైబర్ నేరాలకు సంబంధించిన కొన్ని కేస్ స్టడీలపై ఆయన చర్చించారు.ఈ సదస్సులో సైబర్ క్రైమ్ సీఐ రామచంద్రారెడ్డి, శ్రీసిటీలోని పరిశ్రమలకు చెందిన 120 మంది హెచ్ఆర్ మేనేజర్లు, ఎగ్జిక్యూటివ్లు హాజరయ్యారు.














# పుల్వామా సైనికుల త్యాగానికి నాలుగేళ్లు..

**- వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో**

**అమర జవాన్లకు నివాళులు**




చంద్రగిరి, ఫిబ్రవరి 14, మనం న్యూస్ : తొండవాడ. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యా శాఖ అధికారిణి లలిత కుమారి హాజరై ప్రసంగించారు.2019, ఫిబ్రవరి 14న 40 ఇళ్లలో విషాదఛాయలు అలుముకున్న రోజు. దేశం ఆగ్రహావేశాలతో ఊగిపోయిన రోజు. 40 మంది ధైర్యవంతులు వీరమరణం పొందిన రోజు. జమ్మూకశ్మీర్లోని పుల్వామాలో సైనికులపై దాడి జరిగి నేటికి నాలుగేళ్లు. అమరవీరులను స్మరించుకుంటూ వే ఫౌండేషన్ వారు నివాళులర్పిచడం వారి దేశభక్తి ని తెలుపుతోంది అన్నారు. మాజీ సైనికులు పి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ పుల్వామా దాడితో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఒకే సారి 40 మంది వీరసైనికులు భరతమతా ఒడిలో శాశ్వత నిద్రకు చేరుకోవడంతో దేశమంతా ఆవేశంతో ఊగిపోయింది. శ్రీనగర్ జాతీయ రహదారిలో పేలుడు పదార్థాలు నింపిన వాహనంతో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (=ఖీూ) సిబ్బంది కాన్వాయ్ మీద ఆత్మాహుతి దాడి చేసి నేటికీ నాలుగు సంవత్సరాలు పూర్తయ్యాయి.దేశంలో ప్రతి సంవత్సరం ఈ దాడిని ఖండిస్తూ పుల్వామా దాడి ఘటన మన దేశానికి చీకటి రోజంటూ అమరవీరులకు నేడు పాకిస్తానీ ఉగ్రమూకల దాడిలో వీరమరణం పొందిన అమరజవానుల సేవలను దేశ ప్రజలు ఎన్నటికీ మరవరని.. వారి సేవలను వే ఫౌండేషన్ స్మరించుకోవడం మన భాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెగా సైక్లింగ్తో ఆరోగ్యం సాధ్యం



కల్లూరు, ఫిబ్రవరి 14, మనం న్యూస్: మెగా సైక్లింగ్ తో ఆరోగ్యం సాధ్యమని ఎస్ఐ రవిప్రకాష్ రెడ్డి, ఎంఇఓ సిద్ధరామయ్య, ప్రభుత్వ వైద్యాధికారిణి జానకిరావు, హెచ్ఎం పోకల తాతయ్య తెలిపారు. ఆయుష్మాన్ భారత్ ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కల్లూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండు కూడలి వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బందితో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సైక్లింగ్ పై దృష్టి పెడితే ఆరోగ్యం మీ సొంతమన్నారు. ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. వీటి నుంచి రక్షణకు, ఫిట్నెస్ను కాపాడుకునేందుకు ఆరోగ్య నియమాలు తప్పక పాటించాలన్నారు. సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా దైనందిన జీవితంలో వ్యాయామం, నడక, సైక్లింగ్ వైపు యువత అడుగులు వేయాలని సూచించారు.

## క్రీడాకారుల ప్రోత్సాహానికి సహకారం

**- బొల్లినేని జగన్నాథనాయుడు**



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 14, మనం న్యూస్ : క్రీడాకారుల ప్రోత్సాహానికి తనవంతు సహకారం అందిస్తానని రాచగున్నేరి మాజీ సర్పంచ్, పారిశ్రామిక వేత్త బొల్లినేని జగన్నాథనాయుడు అన్నారు. పట్టణంలోని ఆర్ పీ బీ ఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో టేబుల్ టెన్నిస్ క్రీడాకారులకు మంగళవారం ఆయన బ్యాట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగన్నాథం నాయుడు మాట్లాడుతూ పాఠశాలలో రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడలో సత్తా చాటగలిగిన విద్యార్థులున్నట్లు ఫిజికల్ డైరెక్టర్లు తెలిపారన్నారు. వారు క్రీడల్లో రాణించేందుకు తగిన నాణ్యతా ప్రమాణాలు కలిగిన బ్యాట్లు అవసరమని కోరారన్నారు. ఈ నేపథ్యంలో రూ.10 వేల విలువ కలిగిన 10 బ్యాట్ లను విద్యార్థులకు అందించినట్లు పేర్కొన్నారు. క్రీడల్లో ఉజ్వల స్థాయికి చేరుకోవాలంటూ విద్యార్థులను ప్రోత్సహించారు. భవిష్యత్తులోను విద్యార్థులకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు మునిరెడ్డి, శ్రావణ్ నాయుడు, కార్తిక్, రమేష్ ప్రధానోపాధ్యాయులు శివకుమార్, పీడీలు వెంకటముని, ఇందిర, సరోజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల క్రికెట్ పోటీలను ప్రారంభించిన జేఈవో

**- 6 నెలల్లో ఎస్వీ హైస్కూల్ మైదానం పూర్తిస్థాయిలో అభివృద్ధి**

టీటీడీ, ఫిబ్రవరి 14, మనం న్యూస్: టీటీడీ ఉద్యోగుల క్రీడాపోటీల్లో భాగంగా మంగళవారం తిరుపతిలోని ఎస్వీ హైస్కూల్ మైదానంలో జేఈవో శ్రీమతి సదా భార్గవి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అదే విధంగా ఇక్కడి రిక్రియేషన్ హాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన టేబుల్ టెన్నిస్ టేబుల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, ఉద్యోగులు కోరిన వెంటనే మైదానం అభివృద్ధి కోసం చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి రూ.84 లక్షలు మంజూరు చేసినట్టు తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ క్రికెట్, వాలీబాల్, షటిల్ కోర్టులతోపాటు రిక్రియేషన్ హాల్లో టేబుల్ టెన్నిస్, క్యారమ్స్, చెస్ క్రీడలు ఆడేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. 6 నెలల్లో ఇతర క్రీడా పరికరాలను సమకూర్చి, గోడలకు క్రీడాంశాలతో కూడిన చక్కటి పెయింటింగ్ తో మైదానాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఫిబ్రవరి 2న ప్రారంభమైన క్రీడాపోటీలు 20వ తేదీ వరకు జరుగుతాయని, విజేతలుగా నిలిచిన వారికి ముగింపు సమావేశంలో బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు. ఉద్యోగుల సంక్షేమాన్ని, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని టీటీడీ అనేక చర్యలు చేపడుతోందన్నారు . ఉద్యోగులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ విభాగం డెప్యూటీ ఈవో శ్రీమతి స్నేహలత, ఈ ఈ మురళి ఉద్యోగులు పాల్గొన్నారు.







## నేడు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

## శ్రీనివాసమంగాపురంకు పట్టువస్త్రాలు సమర్పణ

తిరుపతి, ఫిబ్రవరి 14, మనం న్యూస్: ప్రభుత్వ విప్, చంద్రగిరి శాసన సభ్యులు గౌరవనీయులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, సతీ సమేతంగా తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి శ్రీనివాసమంగాపురంకు బుధవారం(15-02-2023) ఉదయం 5.30 గంటలకు ఆధ్యాత్మిక పాదయాత్ర ప్రారంభించనున్నారు. శ్రీనివాసమంగాపురం శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి గరుడ వాహన సేవ సందర్భంగా పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఈ సాంప్రదాయ పద్ధతి దశాబ్ద కాలంగా కొనసాగుతోంది. ఈ ఆధ్యాత్మిక పాదయాత్రలో భక్తులు, ప్రజలు, శ్రేయోభిలాషులు భాగస్వాములు కాగలరు.

**పాదయాత్ర వివరాలు.....**

ఉదయం 5.30 గంటలకు - తుమ్మలగుంట శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ఆధ్యాత్మిక పాదయాత్ర ప్రారంభం..7 గంటలకు - పేరూరు పంచాయతీ9 గంటలకు - తాటితోపు ( వేంకటపతినగర్ ) 9.45 గంటలకు - చెర్లోపల్లి పంచాయతీ10.15 గంటలకు - పుదిపట్ల పంచాయతీ11 గంటలకు - పెరుమాళ్ళ పల్లి పంచాయతీ11.45 గంటలకు - సి.మల్లవరం పంచాయతీ12 గంటలకు - బీజీఆర్ కళ్యాణ మండపంలో మధ్యాహ్న భోజనం (విడిది ఏర్పాటు) అనంతరం 3 గంటలకు శ్రీనివాసమంగాపురం ఆలయం చేరుకొని పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.

# బడి బయట పిల్లలను గుర్తించుటకు సర్వే

బంగారుపాలెం, ఫిబ్రవరి 14, మనం న్యూస్: బంగారుపాలి మండలంలోని 14 సంవత్సరాల మధ్యగల బడి బయట పిల్లలను గుర్తించుటకు మండలంలో ప్రత్యేక సర్వే చేపట్టడం జరిగింది. ఈ సర్వేలో అసలు ఇంతవరకు బడిలో చేరని పిల్లలను, బడికి వెళుతూ మధ్యలో నిలిచి పోయిన వారు ,వలసల వల్ల పనులకు వచ్చి బడికి వేళ్ళని పిల్లలను గుర్తించి వారిని తిరిగి పాఠశాల లకు చేర్పించుటకు చర్యలు తీసుకోవడం అయినది. ఈ సర్వే లో సిఆర్పిలు వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# ముంబయి-గుజరాత్ మధ్య తొలి సమరం

- డబ్ల్యూపీఎల్ షెడ్యూల్ విడుదల..
- మార్చి 4 నుంచి 25 వరకు లీగ్ మ్యాచ్‌లు
- ఫైనల్ మ్యాచ్ మార్చి 26న
- 23 రోజుల పాటు 22 మ్యాచ్‌లు




న్యూఢిల్లీ: మహిళల క్రికెట్ లీగ్ (డబ్ల్యూపీఎల్) తొలి సీజన్ షెడ్యూల్‌ను బీసీసీఐ ప్రకటించింది. మార్చి 4 నుంచి మార్చి 25 వరకు మ్యాచ్‌లు జరగనున్నాయి.

లీగ్ మొదటి మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్- గుజరాత్ జెయింట్స్ జట్లు తలపడనున్నాయి. సాయంత్రం 7:30 గంటల నుంచి డీవై పాటిల్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. రెండో మ్యాచ్ మార్చి 5న బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్-ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య బ్రబౌర్న్ స్టేడియంలో జరుగనుంది. ఇదే రోజున డీవై పాటిల్ స్టేడియంలో మూడో మ్యాచ్‌లో యూపీ వారియర్స్-గుజరాత్ జెయింట్స్ తలపడనున్నాయి.

డబ్ల్యూపీఎల్‌లో మొత్తం ఐదు జట్లు తలపడనున్నాయి. మొత్తం 23 రోజుల పాటు 22 మ్యాచ్‌లు జరుగుతాయి. వీటిలో 20 లీగ్ మ్యాచ్‌లు కాగా, మిగిలిన రెండు ఎలిమినేషన్, ఫైనల్ మ్యాచ్‌లు. ఎలిమినేషన్ మ్యాచ్ మార్చి 24న డీవై పాటిల్ స్టేడియంలో, ఫైనల్ మార్చి 26న బ్రబౌర్న్ స్టేడియంలో జరగనుంది. లీగ్‌లో అన్ని మ్యాచ్‌లు ముంబయిలోనే జరుగుతుండటం గమనార్హం. బీసీసీఐ సోమవారం నిర్వహించిన డబ్ల్యూపీఎల్ వేలం అంచనాలు మించిపోయింది. పురుషుల క్రికెట్‌కు ఏ మాత్రం తీసిపోకుండా మహిళా క్రికెటర్ల కోసం ఫ్రాంఛైజీలు కోట్లు కుమ్మరించాయి. భారత మహిళా క్రికెటర్లతో పాటు, విదేశీ ఆల్రౌండర్ల కోసం ఫ్రాంఛైజీలు పోటీపడ్డాయి.

## అరుదైన రికార్డుకు చేరువలో పుజారా.. రెండో టెస్టు ఆడితే!



న్యూఢిల్లీ: ఛతేశ్వర్ పుజారా.. టీమిండియా టెస్టు జట్టులో ఓ అసాధారణ ప్లేయర్. సుదీర్ఘ ఫార్మాట్‌లో మిస్టర్ వాల్ రాహుల్ ద్రవిడ్ వారసుడిగా ఎన్నో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. విలువైన రికార్డులూ ఖతాలో వేసుకున్నాడు. 13 ఏళ్ల నుంచి భారత టెస్టు జట్టులో ప్రధాన ప్లేయర్‌గా కొనసాగుతున్న పుజారా ఓ అరుదైన మైలురాయిని చేరుకోబోతున్నాడు. ప్రతి క్రికెటర్ కలలు కనే 100వ టెస్టుకు సిద్ధమవుతున్నాడు. కెరీర్‌లో చాలా కొద్ది మందికే దక్కే ఈ అరుదైన అవకాశం పుజారా వశమవ్వబోతుంది.బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో శుక్రవారం (ఫిబ్రవరి 17) నుంచి ప్రారంభం కాబోతున్న రెండో టెస్టు పుజారాకు కెరీర్‌లో వందో టెస్టు కావడం విశేషం. తద్వారా ఈ ఘనత సాధించనున్న 13వ ఇండియన్ క్రికెటర్‌గా పుజారా నిలవనున్నాడు. ఇక ప్రస్తుతం ఉన్న టీమ్‌లో విరాట్ కోహ్లీ తర్వాత ఈ ఘనత అందుకున్న రెండో క్రికెటర్‌గా పుజారా నిలుస్తాడు. విరాట్ గతేడాది మార్చిలో శ్రీలంకతో తన వందో టెస్టు ఆడాడు. పుజారా తన కెరీర్‌లో భారీగా పరుగులు సాధించిన ఆస్ట్రేలియాపైనే ఇప్పుడీ అరుదైన ఘనతను సొంతం చేసుకోనుండటం మరో విశేషం. 2010లో ఆస్ట్రేలియాతో బెంగళూరులో జరిగిన టెస్టులోనే పుజారా అరంగేట్రం చేశాడు. ఇప్పుడు 13 ఏళ్ల తర్వాత మళ్లీ అదే టీమ్‌పై 100వ టెస్టు ఆడబోతున్నాడు. తన తొలి మ్యాచ్‌లో రాహుల్ ద్రవిడ్‌ను కాదని పుజారాను మూడోస్థానంలో పంపగా.. అతడు 72 రన్స్ చేశాడు. దీంతో ఆ మ్యాచ్ గెలిచిన ఇండియా సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ఆస్ట్రేలియాపై అతడు 21 టెస్టులు ఆడాడు. అందులో 52.77 సగటుతో 1900 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు, 10 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

## కోహ్లీకి ఉన్న పాపులారిటీతో రోహిత్‌కు గుర్తింపు దక్కలేదు

### మాజీ కెప్టెన్ ఇయాన్ చాపెల్



న్యూఢిల్లీ: ఓపెనర్‌గా బరిలోకి దిగడం రోహిత్ శర్మ టెస్టు కెరీర్‌ని కాపాడిందని ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఇయాన్ చాపెల్ అభిప్రాయపడ్డాడు. కెప్టెన్‌గా ప్రమోషన్ పొందడం కూడా సుదీర్ఘ ఫార్మాట్‌లో రోహిత్ తిరిగి పుంజుకోవడంలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నాడు. బోర్డర్-గావస్కర్ సిరీస్‌లో భాగంగా నాగ్‌పూర్‌లో జరిగిన తొలి టెస్టులో రోహిత్ శర్మ శతకం (120) బాదాడు. ఆసీస్ బ్యాటర్లు పరుగులు చేయడానికి అష్టకష్టాలు పడ్డ పిచ్‌పై హిట్‌మ్యాన్ ఓపికగా ఆడి సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో భారత్ ఇన్నింగ్స్ 132 పరుగుల తేడాతో విజయం సాధించి నాలుగు టెస్టుల సిరీస్‌లో 1-0 ఆధిక్యం సంపాదించింది.'టెస్టు క్రికెట్‌లో ఓపెనర్‌గా వెళ్లడం రోహిత్ శర్మ కెరీర్‌ని కాపాడింది. మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసి తన అపారమైన నైపుణ్యాన్ని వృథా చేసుకునేలా కనిపించాడు. కానీ, ఓపెనర్‌గా ఆడి మెరుగయ్యాడు. అప్పుడు కెప్టెన్‌గా ఉన్న విరాట్ కోహ్లీకి ఉన్న పాపులారిటీ వల్ల రోహిత్‌కు తగినంత గుర్తింపు దక్కలేదు. రోహిత్ తిరిగి పుంజుకోవడంలో కెప్టెన్సీ కూడా ప్రధాన పాత్ర పోషించింది. జట్టును నడిపించడానికి అవసరమైన క్రమశిక్షణ రోహిత్ ఆటతీరును మరో స్థాయికి తీసుకెళ్లింది. నాగ్‌పూర్ టెస్టులో పిచ్‌ను అర్థం చేసుకుని అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఇరు జట్ల ఆటగాళ్లకు భారత పిచ్‌లపై ఎలా ఆడాలో చూపించాడు. రవీంద్ర జడేజా కొద్దిమేరకు అతడి తరహాలో ఆడాడు' అని ఇయాన్ చాపెల్ వివరించాడు.

## రోహిత్ శర్మ, కోహ్లీ అతడి బౌలింగ్‌లో ఆడటానికి ఇష్టపడరు

### వెటరన్ క్రికెటర్ దినేశ్ కార్తిక్



న్యూఢిల్లీ: యువ క్రికెటర్లతో పోటీపడి మరీ గతేడాది టీ20 ప్రపంచకప్‌లో చోటు దక్కించుకున్న వెటరన్ క్రికెటర్ దినేశ్ కార్తిక్ ఆ మెగా టోర్నీలో ఆశించిన మేరకు రాణించలేకపోయాడు. తర్వాత జట్టులో చోటు కోల్పోయి ప్రస్తుతం కామెంటేటర్‌గా చేస్తున్నాడు. తాజాగా అతడు ఓ షోలో పాల్గొని మాట్లాడాడు. ఈ క్రమంలో తాను నెట్స్‌లో ఎదుర్కొన్న కఠిన బౌలర్ మహమ్మద్ షమి అని వెల్లడించాడు. నెట్స్‌లో అతడి బౌలింగ్‌ని ఎదుర్కోవడం 'టార్చర్' అని చెప్పాడు. భారత స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా నెట్స్‌లో షమి బౌలింగ్‌లో ఆడటానికి ఇబ్బందిపడతారని పేర్కొన్నాడు.'షమి గురించి ఒక్క మాటలో చెప్పాలంటే నేను 'టార్చర్ షమి' అని చెబుతా. ఎందుకంటే నా కెరీర్ మొత్తంలో ఎదుర్కొన్న కఠినమైన బౌలర్ అతడే. నెట్స్‌లో షమి బౌలింగ్‌లో చాలాసార్లు ఆడాను. కొన్ని మ్యాచ్‌లలో ఔట్ కూడా చేశాడు. అతడి నెట్స్‌లో చాలా కఠినమైన బంతులు విసురుతాడు. నేనొక్కడినే ఇలా ఇబ్బంది పడుతున్నానా? అనే అనుమానంతో షమి బౌలింగ్ గురించి విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అడిగాను. వాళ్లు కూడా షమి బౌలింగ్‌ని ఎదుర్కోవడానికి ఇష్టపడమని చెప్పారు' అని వెల్లడించాడు.

## డబ్ల్యూపీఏ వేలంలో ప్రత్యేక ఆకర్షణగా మల్లికా సాగర్..?



న్యూఢిల్లీ: భారత మహిళా క్రికెట్‌లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుడు తూ మహిళా ప్రీమియర్ లీగ్ వేలం విజయవం తంగా చేపట్టింది బీసీసీఐ. తొలిసారిగా జరిగిన ఈ వేలంలో మహిళా క్రికెటర్ల కోసం ఫ్రాంఛైజీలు పోటీపడ్డాయి. ఆద్యంత ం ఉత్సాహంగా జరిగిన ఈ వేలం ప్రక్రి యలో ఓ అమ్మాయి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆమే వేలం నిర్వహకు రాలు మల్లికా సాగర్. దేశ ఫ్రాంఛైజీ క్రికెట్ చరిత్రలోనే ఓ మహిళ వేలం నిర్వహించడం ఇదే తొలిసారి కావడం విశేషం. అందుకే ఆమె ఎంతోమందిని ఆకట్టుకుంది. క్రికెటర్లు సైతం ఆమె వేలం నిర్వహించిన తీరును ప్రశంసిస్తున్నారు. దీంతో ఇప్పుడు ఆమె పేరు నెట్టింట మార్మోగుతోంది. ఆమె ఎవరు అనే నెటిజన్లు తెగ వెతికేస్తున్నారు. ఇంతకీ ఎవరీ మల్లికా సాగర్..?

**క్రిస్టీస్‌లో కెరీర్ మొదలుపెట్టి..**

ముంబయికి చెందిన మల్లికా సాగర్ ఓ ఆర్ట్ కలెక్టర్. ఆధునిక, సమకాలీన భారత కళాకృతుల కన్సల్టెంట్ స్పెషలిస్ట్‌గా పనిచేస్తున్నారు. 48 ఏళ్ల మల్లిక.. క్రిస్టీస్ ఆక్షన్ హౌస్‌లో వేలం నిర్వాహకురాలిగా తన కెరీర్ మొదలుపెట్టారు. 2001లో న్యూయార్క్‌లో తొలిసారిగా మోడ్రన్ ఇండియన్ ఆర్ట్ వేలం నిర్వహించారు. అక్కడ భారత సంతతికి చెందిన తొలి మహిళా ఆక్షనీర్ ఈమే కావడం విశేషం. ప్రస్తుతం ఆర్ట్ ఇండియా కన్సల్టెంట్ సంస్థ భాగస్వామిగా ఉన్న ఈమె.. ముంబయిలో పలు కార్యక్రమాల్లో అరుదైన కళాకృతుల వేలం ప్రక్రియలను నిర్వహించారు.

**క్రీడా వేలానికి కొత్తేం కాదు..**

క్రీడల విభాగంలో మల్లిక వేలం నిర్వహించడం ఇదే తొలిసారి కాదు. 2021లో ప్రొ కబడ్డీ లీగ్ వేలం ప్రక్రియ నిర్వహించి విశేషమైన ప్రశంసలు అందుకున్నారు. అంతేనా..భారత టీ20 లీగ్ చరిత్రలోనే వేలం నిర్వహించిన తొలి భారతీయురాలు కూడా ఈమే. గతంలో ఐపీఎల్ లీగ్ వేలాన్ని రిచర్డ్ మ్యాడ్లీ, హ్యూగ్ ఎడ్మిడెస్ వంటి ప్రముఖులు నిర్వహించిన విషయం తెలిసిందే.

**హ్యూగ్ వీడియోలు చూసే..**

క్రికెట్ వేలం తనకు అనుభవం లేనప్పటికీ.. మల్లిక ఎంతో అద్భుతంగా వేలం నిర్వహించారని ప్రశంసలు దక్కాయి. అందుకోసం తాను ఎంతో నేర్చుకున్నానని ఆమె చెప్పారు. వేలానికి ముందు ఆమె మాట్లాడుతూ.. ''కళాకృతుల వేలం.. క్రీడా వేలం పూర్తిగా విభిన్నం. అందుకే ఈ వేలం ప్రక్రియకు ముందు హ్యూగ్ ఎడ్మిడెస్ వీడియోలు చూశాను. ఆయన ఎంతోకాలంగా ఐపీఎల్ వేలం నిర్వహిస్తున్నారు. ఆయన వీడియోలు నాకు చాలా ఉపయోగపడ్డాయి. ఆయన అనుభవాల నుంచి నేర్చుకున్నాను'' అని చెప్పారు. ఇక డబ్ల్యూపీఎల్ గురించి స్పందిస్తూ.. ఈ నూతన అధ్యాయం చరిత్ర సృష్టిస్తుందని అన్నారు. ఈ లీగ్ మహిళలకు ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని, ఆటలను కెరీర్‌గా ఎంచుకునేందుకు స్ఫూర్తి కలిగిస్తుందని కొనియాడారు.

## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కమిటీని రద్దు చేసిన సుప్రీంకోర్టు




న్యూఢిల్లీ: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కమిటీని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ప్రస్తుత కమిటీ స్థానంలో సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ లావు నాగేశ్వరరావుతో ఏకసభ్య కమిటీని నియమిoచింది. ఇకపై హెచ్‌సీఏ వ్యవహారాలు కొత్త కమిటీ చూసుకుంటుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. హెచ్‌సీఏ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీకోర్టు ఈమేరకు నిర్ణయం తీసుకుంది. జస్టిస్ లావు నాగేశ్వరరావు నేతృత్వంలో హెచ్‌సీఏ ఎన్నికలు నిర్వహించాలని సీనియర్ న్యాయవాది సిద్దార్థ దవే కోర్టును కోరారు. హెచ్‌సీఏలో అసలైన ఓటర్లను ఆయన ఎంపిక చేయగలుగుతారని పేర్కొన్నారు. జస్టిస్ లావు నాగేశ్వరరావు గతంలో ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ కోసం ఎలక్టోరల్ కాలేజీని ఖరారు చేసే ప్రక్రియను పర్యవేక్షించారని, ఇప్పటికే ఐఓఏ ముసాయిదా రాజ్యాంగాన్ని పర్యవేక్షిస్తున్నారని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. జస్టిస్ లావు నాగేశ్వరరావు కమిటీ నివేదిక ప్రకారం తదుపరి ఆదేశాలు జారీ చేస్తామని న్యాయస్థానం తెలిపింది.

## హిట్ కోసం 'గే' గా మారిన హీరో..?



టాలీవుడ్‌లో విభిన్నమైన కథలను ఎంచుకొని గుర్తింపు తెచ్చుకున్న హీరోల్లో శ్రీవిష్ణు ఒకడు. గతేడాది అల్లూరి వంటి పవర్ ఫుల్ పోలీసాఫీసర్ పాత్రలో నటించి మెప్పించాడు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని మాత్రం అందుకోలేపోయింది. దీంతో ఈసారి ఎలా అయినా శ్రీవిష్ణు మంచి హిట్ కొట్టాలని ఎంతో కష్టపడుతున్నట్లు తెలుస్తోంది. ఇక నేడు ఈ హీరో తన కొత్త సినిమాను అధికారికంగా ప్రకటించాడు. వివాహా భోజనంబు ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో శ్రీ విష్ణు నటిస్తున్న చిత్రం 'సామజవరగమనా'. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండ నిర్మిస్తున్న ఈ చిత్రంలో విష్ణు సరసన బిగిల్ ఫేమ్ రెబా మోనికా జాన్ నటిస్తోంది. నేడు ఈ సినిమాను రిలీజ్ చేస్తూ ఒక కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేసిన విషయం తెల్సిందే. అయితే ఈ సినిమా కోసం శ్రీ విష్ణు ఒక పెద్ద రిస్క్ చేస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో ఈ హీరో గే పాత్రలో కనిపిస్తున్నాడట. ఆ పాత్రకు ఎంతో ప్రాధాన్యం ఉండడంతో కాదనకుండా ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఒకప్పుడు హాలీవుడ్, బాలీవుడ్‌లో ఉండే ఈ గే పాత్రలు ఇప్పుడు టాలీవుడ్‌లో కూడా ట్రెండ్ అవుతున్నాయి. ఈ మధ్యనే హీరో సుధీర్ బాబు హంట్ సినిమాలో గే పాత్రలో కనిపించాడు. అయితే ఈ పాత్ర అతనికి సెట్ అవ్వలేదు.. మరి శ్రీవిష్ణుకు ఏమైనా కలిసి వస్తుందేమో చూడాలి.

## అనారోగ్యంతో బాధపడుతున్న రేణూ దేశాయ్.. త్వరలోనే కోలుకుంటానంటూ పోస్ట్



'బద్రి' సినిమాతో ఇండస్ట్రీలోకి వచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది రేణూ దేశాయ్. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన సినిమాల గురించి, వ్యక్తిగత విషయాల గురించి సమాచారాన్ని అందిస్తుంటుంది. తాజాగా ఆమె ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యపై పోస్ట్ పెట్టింది. త్వరలోనే కోలుకొని సాధారణ స్థితికి వస్తానని ఆశిస్తున్నట్లు చెప్పింది.

''అందరికీ ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. నేను గత కొన్ని సంవత్సరాలుగా గుండె సంబంధ సమస్య, మరికొన్ని ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాను. ఈ విషయాన్ని ఇప్పుడు ఎందుకు చెబుతున్నానంటే.. నాలాగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ధైర్యాన్నివ్వడం కోసం, వారిలో పాజిటివిటీ నింపేందుకు చెబుతున్నాను. మనం ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా ధైర్యాన్ని కోల్పోకూడదు. ఎప్పుడూ బలంగా ఉండాలి. అలా ఉంటే ఎప్పటికైనా ఫలితం వస్తుంది. మీపై, మీ జీవితంపై ఆశను కోల్పోవద్దు. ఈ విశ్వం మనకోసం ఎన్నో అద్భుతాలను దాచి ఉంచింది. ఎలాంటి పరిస్థితులనైనా నవ్వుతూ ఎదుర్కోవాలి'' అని చెప్పింది. ప్రస్తుతం తాను చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపింది. మందులు, యోగా, పోషకాహారాన్ని తీసుకుంటున్నట్లు చెప్పింది. త్వరలోనే మాములు స్థితికి వచ్చి.. తిరిగి షూటింగ్‌లో పాల్గొనాలని ఆశిస్తున్నట్లు తెలిపింది. ఇక ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు ఆమె త్వరగా కోలుకోవాలని కోరుతూ కామెంట్స్ పెడుతున్నారు.

# మనం సినిమా

## ప్రేక్షకుల 'పల్స్' పట్టుకుంటారా!?



యథార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన సినిమా 'పల్స్'. ఆర్.టి. మూవీ మేకర్స్ పతాకంపై రమణ తూముల స్వీయ దర్శకత్వంలో దీనిని నిర్మించారు. దిలీప్ కుమార్ మల్లా, రోషిణి పటేల్ సింగాని జంటగా నటించిన ఈ చిత్రంలో 'కేరాఫ్ కంచరపాలెం' రాధ, చంద్రశేఖర్ పాత్రుడు, డాక్టర్ శివరాం తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి తండ్రి, రచయిత, దర్శకులు, నటులు కె. శివశక్తి దత్తా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఫస్ట్ లుక్ చూస్తుంటే చిత్ర దర్శకుడు రమణ ఆడియన్స్ 'పల్స్' కచ్చితంగా పట్టుకుంటాడనే నమ్మకం కలిగింద'ని అంటూ చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వినూత్న ప్రేమకథా చిత్రానికి నిజాని అంజన్ సంగీతం సమకూర్చగా, చందు ఏజే సినిమాటోగ్రఫీ అందించారు. దీనికి కూర్పరిగా ఉదయ్ చైతన్య వ్యవహరిస్తున్నారు.

## 'ఆపరేషన్ రావణ్' కోసం జీవితగా రాధిక!



'పలాస 1978' చిత్రంతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు హీరో రక్షిత్ అట్లూరి. అతని తాజా చిత్రమే 'ఆపరేషన్ రావణ్'. ఇటీవల ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్ విడుదలై ప్రేక్షకులలో ఆసక్తిని రేకెత్తించింది. ఈ సినిమాలో అలనాటి కథానాయిక రాధిక ఓ కీలక పాత్ర పోషించారు. ఆవిడ క్యారెక్టర్ లుక్ పోస్టర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ, ఇందులో నేను జీవిత అనే పాత్రను పోషించాను. గతంలో నేను నటించిన 'స్వాతి ముత్యం, స్వాతి కిరణం' లాంటి అత్యంత ప్రజాదరణ పొందిన చిత్రాలు ఈ సినిమాలోని ఈ పాత్ర చేస్తుంటే గుర్తొచ్చాయి. దర్శకుడు వెంకట సత్య చెప్పిన 'ఆపరేషన్ రావణ్' స్క్రిప్ట్ నాకు బాగా నచ్చింది. నాది ఎంతో హృద్యమైన పాత్ర అని అన్నారు. దర్శకుడి గురించి మాట్లాడుతూ 'తొలి చిత్రం అయినప్పటికీ వెంకట సత్య తన పాత్రని మలిచిన తీరు, చిత్రాన్ని తీర్చిదిద్దిన విధానం ఎంతగానో ఆకట్టుకుందని, తెలుగుతో పాటు ఏక కాలంలో తమిళంలో విడుదలవుతున్న ఈ చిత్రంలో పని చేయడం చాలా సంతోషంగా ఉంద'ని అన్నారు. సుధాస్ మీడియా బ్యానర్ మీద ధ్యాన్ అట్లూరి నిర్మిస్తున్న ఈ న్యూ ఏజ్ యాక్షన్-సస్పెన్స్ థ్రిల్లర్ 'ఆపరేషన్ రావణ్'లో రక్షిత్ అట్లూరి సరసన సంకీర్తన విపిన్ హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రం షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుని నిర్మాణానంతర కార్యక్రమాలను జరుపుకుంటోంది.

## 'ఆస్కార్' మరచిపోలేని విల్ స్మిత్ దెబ్బ!



ఆస్కార్ అవార్డుల ప్రదా నోత్సవం అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తూనే ఉంటు ంది. ఈ సారి ఆస్కార్ ప్రదానోత్సవం భారతీ యులకు, అందునా మన తెలుగు వారికి మరింత ఆసక్తి కలిగించక మాన దు. ఎందుకంటే రాజమౌళి తెరకెక్కించిన 'ట్రిపుల్ ఆర్' చిత్రం ద్వారా బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో ఆ సినిమా లోని 'నాటు నాటు' పాట నామినేషన్ సంపాదించింది. ఇదిలా ఉంటే ఈ సారి ఆస్కార్ నామినేషన్స్ సంపాదించిన వారందరికీ ఇటీవల ఏర్పాటు చేసిన 'లంచన్'లో కొన్ని నవ్వుల పువ్వులు చోటుచేసుకున్నాయి.ఈ వేడుకలో స్టీవెన్ స్పీల్ బెర్గ్, మైఖేల్ విలియమ్స్, ఆస్టిన్ బట్లర్, ఏంజెలా బాసెట్, హాంగ్ చువా, బ్రెండన్ ఫ్రాసెర్ వంటి వారితో పాటు టాప్ స్టార్ టామ్ క్రూయిజ్ కూడా పాలు పంచుకున్నాడు. టామ్ క్రూయిజ్ నటించిన 'టాప్ గన్- మేవరిక్' బెస్ట్ పిక్చర్ కేటగిరీలో నామినేషన్ సంపాదించింది. ఈ సినిమా నిర్మాతల్లో ఒకరిగా టామ్ ఈ లంచన్‌లో పాల్గొన్నాడు. ఇది వరకు ఎన్నడూ ఎరగని ఆనందం టామ్‌లో కనిపించిందని చూసిన వారు చెబుతున్నారు. తాను ఎంతో 'ఎంజాయ్' చేశానని టామ్ సైతం పేర్కొన్నాడు. టామ్ భలే హుషారుగా అందులో పాల్గొన్న నటీనటులతో, దర్శకనిర్మాతలతో ఫోటోలు తీయించుకోవడంతోనే అతనెంత ఆనందంగా ఉన్నాడో అర్థమైందని అంటున్నారు హాలీవుడ్ జనం. ఈ 'లంచన్'లో పాల్గొన్న వారిని ఉద్దేశించి, ఆస్కార్ అకాడమీ ప్రెసిడెంట్ జానెట్ యాంగ్ చేసిన వ్యాఖ్యలు కూడా అందరిలోనూ నవ్వులు పూయించాయి. ఎందుకంటే ఆమె ఎక్కువగా గత యేడాది ఆస్కార్ వేడుకలో విల్ స్మిత్ చేయిచేసుకున్న అంశం గురించే మాట్లాడారు. గత సంవత్సరం హాలీవుడ్ స్టార్ హీరో విల్ స్మిత్ ఆస్కార్ అవార్డుల వేడుకలో వ్యాఖ్యాత క్రిస్ రాక్‌పై చేయి చేసుకోవడాన్ని ఎవరూ మరచిపోలేదు. అది విచారకరమైన సంఘటన అని, అది పునరావృతం కాకుండా చూసుకోవలసిన బాధ్యత అకాడమీ మీదనే ఉందనీ జానెట్ యాంగ్ అన్నారు. ఈ సంఘటన ద్వారా అకాడమీ మరింత పారదర్శకంగా ఉండాలని నిర్ణయించిందని, ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మన వ్యక్తిగత ప్రతిష్ఠ కోసమే కాదు, చిత్రపరిశ్రమ గౌరవాన్నీ పరిరక్షించవలసి ఉంటుందని ఆమె చెప్పారు. అకాడమీ కూడా అత్యున్నత ప్రమాణాలను అనుసరించి, ఇలాంటి సంఘటనలుజరగకుండాచూసుకుం టుందనీ హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆస్కార్ అవార్డు ప్రదానోత్సవం రోజున విజేతలు తమ ప్రసంగంలో 45 సెకండ్లకు మించి మాట్లాడరాదన్న నియమాన్నీ పదే పదే గుర్తు చేశారు. అంటే 45 సెకండ్లకు మించి మాట్లాడితే ఎవరైనా కొట్టే ప్రమాదం ఉందా? అంటూ అతిథుల్లో కొందరు వ్యాఖ్యానించడం మరిన్ని నవ్వులు పూసేలా చేసింది.

## రసవత్తరంగా నిర్మాతల మండలి ఎన్నికలు




తెలుగు చలనచిత్రనిర్మాతల మండలి ఎన్నికలు రసవత్తరంగా మారాయి. ఇటీవల నిర్మాణవ్యయం తగ్గించుకోవాలనే ఉద్దేశంతో షూటింగ్స్ బంద్‌ని అందరూ కలసి తీసుకున్న నిర్ణయాల దృష్ట్యా ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగుతాయని భావించినప్పటికీ సి.కళ్యాణ్ ఆధ్వర్యంలోని ప్రొడ్యూసర్ కౌన్సిల్ ప్యానెల్‌కి దిల్ రాజు అండ్ కో ఆధ్వర్యంలోని ప్రోగ్రెసివ్ ప్రొడ్యూసర్స్ పానెల్‌కి మధ్య ముఖ్యమైన పదవులతో పాటు ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్ మధ్య పోటీ తప్పనిసరి అయింది. ఉపాధ్యక్ష పదవులకు అశోక్ కుమార్‌తో పాటు సుప్రియ, కోశాధికారి పదవికి తుమ్మలపల్లి రామసత్యనారాయణ ఏకగ్రీవంగా ఎంపిక కాగా మిగిలిన పదవులకు వచ్చే ఆదివారం అంటే 19న ఎన్నికలు జరగనున్నాయి. నిర్మాతల మండలి ప్యానెల్ నుంచి అధ్యక్ష పదవికి జెమినీ కిరణ్, కార్యదర్శులుగా ప్రసన్నకుమార్, వైవీయస్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్‌గా వి.అశోక్ కుమార్, సి.హెచ్.వి.యస్.ఎన్.వి బాబ్జీ, బి.బాపిరాజు, గోపీనాథ్ ఆచంట, పల్లి కేశవరావు, పూసల కిశోర్, పద్మాలయ నరసింహారావు, నయీమ్ అహ్మద్, ప్రతాని రామకృష్ణగౌడ్, వై.రవీందర్ బాబు, జి.శంకర్, కె.వెంకటరమణా రెడ్డి, వజ్జా శ్రీనివాసరావు పోటీపడుతుండగా ప్రోగ్రెసివ్ ప్రొడ్యూసర్స్ ప్యానెల్ నుంచి అధ్యడుగా కె.ఎల్. దామోదర ప్రసాద్, కార్యదర్శులుగా జె.వి.మోహన్ గౌడ్, మోహన్ వడ్లపట్ల, ఉపకార్యదర్శులుగా సి. భరత్ చౌదరి, ఎ. గురురాజ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్స్‌గా అభిషేక్ అగర్వాల్, డి.వి.వి. దానయ్య, తోట కృష్ణ, బి. మధుసూధన్ రెడ్డి, ఎన్. పద్మిని, రాహుల్ యాదవ్ నక్కా, రామకృష్ణ గారపాటి, రవికిశోర్, రవీంద్రగోపాల, యలమంచి రవిశంకర్, సాయిరాజేశ్ నీలం, వై. సురేందర్ రెడ్డి, వి. వెంకటరమణారడ్డి (దిల్ రాజు), వేణుగోపాల్ బి, విజయ్ కుమార్ రెడ్డి పోటీ పడుతున్నారు. అయితే ఉపకార్యదర్శి పదవులకు సి. కళ్యాణ్ ప్యానల్ నుంచి పోటీ లేనప్పటికీ నట్టికుమార్ ఇండిపెండెంట్ గా పోటీ పడుతుండటంతో అతనికి సహకారం అందిస్తున్నట్లు వినికిడి. మరి ఈ రెండు ప్యానెల్స్ లో ఎవరిది పై చేయి అవుతుందో చూడాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.